ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు
గమనించారా ?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు చాలా ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి.

# ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 105

గురువారం 16-7-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు




# విచారణ పూర్తికాగానే మహిళా సంక్షేమశాఖ

## అవకతవకల పరిశీలన

### ప్రత్యేక ప్రకటనద్వారా శాసనసభ్యులకు మంత్రి శ్రీమతి సదాలక్ష్మి హామీ

### మంత్రి సభలో లేకపోవడంపై విమర్శ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూలై 15:

శ్రీ సంక్షేమవిభాగంలో అవకతవకలు, అసంతృప్తికరమైన పరిస్థితులు గురించి దర్యాప్తు ముగిసినవెంటనే, ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తుందని రాష్ట్ర సమాజ సంక్షేమమంత్రి శ్రీమతి సదాలక్ష్మి నేడు శాసనసభ్యులకు అందజేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

ప్రకటనను నేడు శాసన సభ్యులకు సమాచారాన్ని తెల్పేనిమిత్తం వారికి అందజేశారు.

ప్రకటన అందజేయబడిన సందర్భంలో సమాజ సంక్షేమశాఖామంత్రి సభలో లేకపోవడాన్ని శ్రీ కే విఠల్ గోపాలకృష్ణయ్య సభాపతి దృష్టికి తెచ్చారు. ఆమె తరఫున ఎవరు ఈ ప్రకటనను సభముందు వుంచింది తెలుసుకోవాలని ఆయనకు వున్నదని ఆయన అడిగారు. ఇప్పుడు ఈ బాధ్యతను నెత్తిమీద వేసుకునే మంత్రి ఎవ్వరూ లేనించడం లేదు గనుక, ఈ ప్రకటనను సభ్యుల సమీక్షకోసం అందజేయబడినట్లే భావించవలసి వుంటుందని సభముందు వుంచినట్లు అనుకోడానికి వీలులేదని సభాపతి అన్నారు.

ఈ విషయాన్ని గురించి జులై 7 న ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు, ఇప్పుడు ఈ ప్రకటనకు కొన్నితేడాలు వైరుధ్యాలు కల్గిస్తున్నాయని శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

సభాపతి "మంత్రులు పనిమీద ఇట్టి సంప్రదాయాన్ని నెలకొల్పడం దురదృష్టకరం" అన్నారు. సభ్యులను ఆ ప్రకటనను పరిశీలించవలసిందని కోరారు. రేపు ఈ సంగతి మీటింగులో పరిశీలించవచ్చునని చెప్పారు.

జులై 7 న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విషయమై ఒక ప్రకటన చేశారు. అప్పుడు అయన ఈ వ్యవహారానికి సంబంధించి అనుసరిస్తున్న తాజా పరిస్థితి ఏమిటో తెలుసుకోడానికి పరిశీలన జరిపించగలమని హామీ ఇచ్చారు. ఇప్పుడు సమాజ సంక్షేమశాఖామంత్రి ఈ ప్రకటన ఆ హామీని పురస్కరించుకొని వచ్చింది.

### ఫ్రాకులు : ట్రౌజర్లు

టూన్‌డిన్ (న్యూజిలాండ్), జూలై 15: పైభాగంలేకుండా వున్న "ఫ్రాక్"ల ప్రదర్శనానికి ప్రతిగా ట్రౌజర్లులేకుండా ప్రదర్శనం ప్రారంభమైంది.

పైభాగంలేని దుస్తులు ప్రదర్శించడంలో స్త్రీని నమూనా ఉపయోగించిన సందర్భంలో ఇక్కడి విశ్వవిద్యాలయం విద్యార్థులు కొందరు ట్రౌజర్లు విప్పుకొని ప్రదర్శనలకు దిగారు.

"వారికిపైన అచ్ఛాదనం ఏమీ అక్కరలేనప్పుడు మాకు క్రిందిభాగంలో అక్కరలేదు" అని వీరు అన్నారు.

అయితే అటు ఆ ప్రదర్శనంలోను, ఇటు ఈ ప్రదర్శనంలోను గూడా అచ్ఛాదనాలతో వున్నారు.




# తిరుపతి యాత్రికులకు అధిక సౌకర్యాలు

### దేవాదాయ శాఖ మంత్రి హామీ

హైదరాబాద్, జులై 14: తిరుపతి యాత్రికులకు అధికంగా సౌకర్యాలు కల్పించడానికి అవసరమైన చర్యలు అన్నీ తీసుకోబడుతాయని దేవాదాయ శాఖమంత్రి హామీ ఇచ్చారు.

యాత్రికులను కొండపైకి తీసుకొని వెళ్లడానికి దేవస్థానమువారు 50 బస్సులను నడుపుతున్నారని, మరికొన్ని బస్సులను వేయదలచారని, కాంటీన్ లాభనష్టము చూసుకొనని ప్రతిపదికపై నడుపుతారని మంత్రి తెలియజేసారు.

నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సౌకర్యాలలోపము గూర్చి చర్చకు వచ్చినప్పుడు మంత్రిపై హామీఇచ్చారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ అత్తలూరి నర్సేశ్వరరావు (మితవాద కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ రామేశ్వరములో తిరుపతి దేవస్థానం సత్రం నిర్మాణము నిమిత్తం స్థలం కేటాయించబడిందని వారణాశిలో సత్రము నిర్మించే ప్రతిపాదనలేదనీ, శాస్త్రీయమునకు తెలుగుసత్రాలను నిర్మించడము తమ విధానమనుగుణమని దేవాదాయాల మంత్రి తెలియజేశారు.

మరో ప్రశ్నకు సమాధానముగా యాత్రికుల కోసము దేవస్థానము ఘాట్‌రోడ్డుమీద 50 బస్సులను నడుపుతున్నారని, మరికొన్ని బస్సులను వేయదలచారని ఆయన చెప్పారు:

అత్యవసర పరిస్థితి నిర్వడిన వలిఅముగా శేండవఘాట్ రోడ్ నిర్మాణము వాయిదాపడినట్లు శ్రీ వెంకట్రామయ్య తెలియజేశారు.

కాంటీన్‌కు సంబంధించి సంవత్సరము రెన్టు తెంట్లపైన రు 3 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు వార్షికలాభము రు 5 వేల నుండి రు 40 వేల వరకు వున్నట్లు లాభనష్టం చూసుకొనకుండా కాంటీన్‌ను నిర్వహించడము దేవస్థానము అధికారుల లక్ష్యమని మంత్రి తెలియజేశారు. పాయిభానాలను, స్నానాలగదులను ఎక్కువగా నిర్మిస్తున్నట్లు చెప్పారు.

సిబ్బంది విషయంలో విద్యా సంస్థలలో సాంకేతిక అధ్యాపక సిబ్బందిని చేర్చుకొనుటకు ఒక సెలెక్షన్‌కమిటీ వుందని, గుమాస్తాలను, ఇతర సచివాలయ నియామకము ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు ద్వారా జరుగుతున్నదని మంత్రి తెలియజేశారు.

దేవస్థానమునకు ప్రత్యేకంగా అకౌంట్సు శాఖవుందని శ్రీ ఆలపాటి చెప్పారు. వీరు మానమిచ్చే సైన్, రసాదా, కాంటీన్ వగైరాల లెక్కల నిర్వహణకు ఒకపద్ధతి ప్రవేశపెట్టబడినట్లు చెప్పారు.

శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు ప్రశ్నకు సమాధానముగా జిల్లా, తాలూకా కేంద్రాలలో హిందూమత ప్రచార కేంద్రాలను ప్రారంభించే ప్రతిపాదనలేదని మంత్రి తెలియజేశారు.

### ఆహారస్థితి

చండిఘర్, జులై 15: ఆహార పరిస్థితిపై ఆందోళనకు కారణం లేకపోయినా, వచ్చే కొద్దినెలలలో ధరల దృష్ట్యా కటకట తప్పదని ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ నిన్న ఇచ్చట పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

"ఈ పరిస్థితినుంచి బయటపడ్డానికి, దీనిని తట్టుకోడానికి కేంద్రము, రాష్ట్రాలూ గూడా తాము చేయగల్గిందంతా చేస్తున్నా" యని ఆయన చెప్పారు.

ఈ పరిస్థితి స్వార్థప్రయోజనాలకు వినియోగించుకోవద్దని ఆయన రాజకీయపక్షాలకు ఒక విజ్ఞప్తిచేశారు.

ఆహారధాన్య విషయంలో కేంద్రం మధ్యేమార్గాన్ని అనుసరిస్తున్నదని, పూర్తిగా స్వేచ్ఛావ్యాపారాన్ని కొనసాగినివ్వడం ప్రభుత్వానికి సమ్మతంకాదని, అట్లాకంట్రోళ్ళకు, లేవిలింగులను దిగడని ఆయన చెప్పారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు. ఆహారధాన్యాలలో స్వేచ్ఛావ్యాపారాన్ని ప్రచారం చేస్తున్నవాళ్ళు, వ్యాపారస్థులు ప్రజలజీవితాలతో చెలగాటం ఆడనివ్వడం తగని విషయంగా గ్రహించడంలేదు. అయితే ప్రభుత్వ ఆహారధాన్యపు వ్యాపారాన్నంతా తీసుకోవాలని, సూపర్‌మార్కెట్లు వ్యాపారమార్గాలను సిబ్బందివరం చేయాలనుకోవడంలేదు.

"నాల్గవప్రణాళికలో వ్యవసాయ కార్యక్రమాలకు అత్యధికమైన ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. చిన్న నీటిపనర్లు మొదలైన కార్యక్రమాలకు డబ్బు కొరతవుండదు, అంతేగాక రైతులకు అధికంగా ఎరువులను సరఫరా చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

"మూడవప్రణాళిక కాలంలో వ్యవసాయరంగంలో పెట్టుకున్న లక్ష్యాలలో చెరుకు సార–నీటి సంబంధించినంతవరకు అప్పుడే లక్ష్యాలమించి పనిజరిగింది. ప్రత్తి, గోధుమ, నూనె గింజలు ఈ పంటలు లక్ష్యాల లగ్గి వున్నాయి. బరువుల తోటువల్ల ఇది ఇట్లా జరిగింది.

# లక్షగ్రామాలకు విద్యుత్ సప్లయి

### కొత్తప్రణాళికలక్ష్యం: ఖర్చుతగ్గింపు ఆలోచన

న్యూఢిల్లీ, జూలై 15: నాలుగవ పంచవర్ష ప్రణాళికలో మరో లక్ష గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి కాగలదని తెలిసింది.

గ్రామీణ విద్యుచ్ఛక్తి సప్లయిలో ఎదుర్కొంటే ముఖ్య సమస్యలు విద్యుదుత్పత్తి, పంపిణీ ఖర్చులేగనుక వాటిని తగ్గించే పద్ధతులను గురించి కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖ ఆలోచిస్తున్నది. ఇందుకు దాదాపు రు 500 కోట్లు కావలసి వస్తుంది. 9 లక్షల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయిచేయాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఖర్చులు తగ్గించాలని భావిస్తూ వచ్చారు. ఈ ఖర్చు తగ్గింపుకుగాను కేంద్ర జల–విద్యుచ్ఛక్తి సంఘం చౌకరకం సామగ్రిని వాడాలని, వాటికి ఒక ప్రమాణం నిర్ణయించాలని సూచించింది. ముద్రాసు, ఈ ప్రయోగం విజయవంతంగా అమలు చేయబడిగింది.

వందరుతీలు, సహకార సంఘాలు ఈ సప్లయి బాధ్యత తీసుకోవాలన్న ప్రతిపాదన పట్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్సాహం చూపలేదు. ప్రధాన సప్లయి లైన్లకు ఇరువైపులా దగ్గరలోవుండే గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయిచేసే సందర్భంలో ఖర్చు తగ్గించ వీలవుతుందని ఒక అభిప్రాయం.

తృతీయ ప్రణాళికి ఆఖరుకు 45 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి కాగలదు. చతుర్థ ప్రణాళికకు ఇంకా పెద్ద కార్యక్రమం ఆలోచనలో వున్నది. చిన్న నీటివనరుల నిర్మాణానికి ప్రాముఖ్యం హెచ్చుతున్నందున, విద్యుత్ సరఫరాకు కూడా ప్రముఖ స్థానం ఇవ్వాల్సివున్నదని అంతా గుర్తించారు.

### సోమాలియా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

మొగదిషు, జులై 15: సోమాలియాలో శ్రీమాద్‌జిహాస్సెన్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం 69–57 ఓట్లతో నెగ్గింది.

### విద్యార్థులకు అధ్యాపకులకు మధ్య పోరాటం

ఆలెప్పీ, జూలై 14: ఇప్పటికు ఉత్తరంగా 5 మైళ్ళదూరంలోవున్న కాలపూర్ అనేచోట ప్రభుత్వ హైయ్యర్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు, అధ్యాపకులకు మధ్య పోరు సాగిందని, ఇందులో క్షతగాత్రులైన ఇద్దరు విద్యార్థులను జిల్లా ఆస్పత్రిలో చేర్చారని పోలీసులు తెలియజేస్తున్నారు.

గతవారంలో ఒక విద్యార్థిని ఒక వ్యక్తి దుర్భాషలాడాడు. దానిపై విద్యార్థులు ఆలిగారు. వారు కళాశాల కార్యాలయం ముందు ప్రదర్శనలు చేద్దామనుకొని క్లాసులోంచి బయటికి రాబోయిన సందర్భంలో ఈపోరు ప్రారంభమైంది. అప్పుడు పోలీసులువచ్చి పరిస్థితి అదుపులోకి తెచ్చారు.

### హిందూస్తాన్ ఏరో నాటిక్స్ సంస్థ

న్యూఢిల్లీ, జులై 15: హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ లిమిటెడ్‌ను, ది ఏరో నాటిక్స్ ఇండియా లిమిటెడ్‌ను కలిపి హిందూస్తాన్ ఏరో నాటిక్స్ లిమిటెడ్ అన్న పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసారట: ఈ సంస్థ అక్టోబరులో అవతరిస్తుంది.

# 'మారుత్' ఫైటర్‌ను సూపర్సోనిక్‌గా మార్పు

### అమెరికా తోడ్పాటు: భారత్ సమ్మతి

న్యూఢిల్లీ, జూలై 15: "మారుత్" ఫైటర్ విమానాన్ని "సూపర్ సోనిక్" ఫైటరు విమానంగా మార్చడంలో అమెరికా సహాయాన్ని స్వీకరించడానికి భారతప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

ఇప్పుడు ఈ ఫైటర్‌విమానం సంగతి పరిశీలించేందుకుగాను అమెరికానుంచి త్వరలో అర్జునరు విమాన నిపుణులు, విమానంఇంజన్ల నిపుణులురానున్నట్లుగూడ తెలియవస్తున్నది.

ఈ నిపుణులు హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీ, రక్షణమంత్రిత్వశాఖల అతిథులుగా వుంటారు.

ఈ వచ్చే నిపుణులలో "డిజైన్" నిపుణులు, విమానజట్రం నిపుణులు, ఇంజన్ల నిపుణులుగూడా ఉంటారని, వారు ఫైటర్ విమానం పనితీరు పద్ధతిని పరిశీలించి దానిని మెరుగుపరచే మార్గాలను సూచించగలరని తెలియవస్తున్నది.

ఇప్పుడు ఈ జరిగే కృషియొక్క ఆంతర్యం, "మారుత్" ఫైటర్‌ను "అల్ వెదర్" ఫైటర్‌గా మార్చడానికి, దానికితగిన ఇంజన్‌ను నిర్ణయించటానికి అని తెలియవస్తున్నది.

ఈ ఇంజన్ సమస్యను పరిష్కరించేందుకు ఈ నిపుణులు అనేకమైన ఇంజన్లను పరిశీలిస్తారు. బ్రిటిష్ ఇంజన్లు, అమెరికాలో నిర్మించిన రెండురకాల ఇంజన్లను పరిశీలిస్తారు. ఈ ఇంజన్లలో జనరల్ ఎలెక్ట్రిక్ వారి ఇంజన్‌గూడా ఒకటి ఉంది.

అవసరమైతే విమాన చట్రాన్ని గూడా సంస్కరించడానికి ఆలోచనలు జరుగుతున్నాయి.

ఎమైనా 'మారుత్" ఫైటర్‌కు సరయైన ఇంజన్‌ను నిర్ణయించడంలో అమెరికా నిపుణులు సహాయంచేస్తారు.

భారతదేశం నిర్మించిన జెట్ ఫైటర్‌ను అమెరికా విమానబలం నిపుణులు మెచ్చుకొన్నారు. కాని దానిని సూపర్‌సోనిక్ విమానంగా మార్చాలంటే ఇంకా చాలాపని జరగవలసి వున్నదని భావిస్తున్నారు.

పోతే జెట్‌ఫైటర్ ఉత్పత్తినీ పెంచే ఏర్పాట్లపైగూడా అమెరికా నిపుణుల సలహాలు ఇవ్వగలరని తలచబడుతున్నది. (సాఫెస్)

# ఆఫ్రికా అధినాయక సభకు షోంబే సమస్య

కెయిరో, జులై 15: జులై 17 న జరిగే ఆఫ్రికా రాజ్యాల అధినేతల మహాసభకు శ్రీ షోంబేను పంపవద్దని కోరుతూ ఇక్కడ సమావేశంఅవుతున్న ఆఫ్రికా ఐకమత్య వ్యవస్థ విదేశాంగ మంత్రుల సమావేశం గత రాత్రి కాంగో అధ్యక్షుడు శ్రీ కసవుబుకు ఒక తంతిని పంపించినట్లు తెలుస్తున్నది.

అయితే లియోపాల్డ్‌విల్‌లో జారీ అయిన అధికార ప్రకటనమబట్టి శ్రీ షోంబే ఈ మహాసభకు హాజరుకావడానికి నిశ్చయించుకున్నట్లే విదితం అవుతున్నది.

13 వ తేదీ రాత్రి కాంగో మంత్రిమండలి సమావేశమై కెయిరోకు శ్రీ షోంబేయాత్రకు అనుమతిం'ంది. అయితే ఆయన ఎప్పుడు ఈ అధినాయక మహాసభలో పాల్గొనేందుకు పోయేదిమాత్రం ఇప్పుడు వెలువడిన అధికార ప్రకటనలో లేదు.

కాంగో అధ్యక్షుడు ఈ సభకు హాజరు కానున్నట్లు తాపూర్వమే ప్రకటించబడింది.

కెయిరోలో సమావేశం అవుతున్న ఆఫ్రికా విదేశాంగమంత్రులు మొన్న రాత్రి శ్రీ షోంబే సహ్యసురూర్చె చర్చించారు శ్రీ షోంబేను అధినాయక సభకు రానిస్తే చిక్కు ఏర్పడుతుందని ఘనా అధ్యక్షుడు శ్రీ ఎన్ క్రుమా లండన్‌నుంచి అరబ్ పబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌కు ఒక వర్తమానం పంపించారు. శ్రీ షోంబేపట్ల తమకుగల వ్యతిరేకతను ఇక్కడి ఘనా ప్రతినిధులు ఎవ్వరూ దాయడంలేదు. లుముంబా హత్యతో సంబంధం వున్నట్లు అనుమానించబడుతున్న శ్రీ షోంబే మ ఆఫ్రికా రాజ్యాధినేతలు చాలామంది విమర్శిస్తున్నారు.

ఇది ఇట్లావుండగా ఆఫ్రికా సమాఖ్యను, దానికి ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటుచెయ్యాలని డా. ఎన్‌క్రుమా ఒక సూచన చేస్తున్నారు. ఈ అంశాన్ని అధినాయకసభ ఎజెండాలోగూడా చేర్చారు. ఆఫ్రికారాజ్యాల నేతలు ఈ ప్రతిపాదన బాగానేవున్నదంటున్నా, దాని ఆచరణకు ఇది అదనుకాదని అంటున్నట్లు తెలుస్తున్నది.

# భారత్ అభివృద్ధిపథంపై బ్రిటన్‌కు వివరీకరణ

### లండన్ సభలో ఇందిర అభిభాషణ

లండన్, జూలై 15: ప్రధాన ప్రపంచ సమస్యలపై భారతదేశ అభిప్రాయాలనూ, ఆ దేశంలో జరుగుతున్న విస్తారమైన మార్పులనూ బ్రిటిష్ ప్రజానీకానికి తెలియపరుస్తూ ఉండవలసిందని శ్రీమతి ఇందిరా గాంధి "ఇండియాలీగు" వారిని కోరారు.

ఈ పని ఒక్క ఇండియాలీగు మాత్రమేకాక ఇక్కడ వుంటున్న ఈ దేశం మూడవానికి వచ్చివిడుతూవుండే భారతీయులుకూడా చేయవలసివస్తోందని ఆమె ఈ లీగు అధ్యర్థ్యా జరిగిన ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ అన్నారు.

శ్రీమతి ఇందిర ఇట్లా అన్నారు: భారతదేశంలో ఎంతోమంది విదేశీ విశేషకులు వున్నారు. వార్తా ప్రసార సౌకర్యాలు ఎంతో వృద్ధి చెందాయి. అయినా అక్కడ ఏమి జరుగుతోందో ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలపై ఆ దేశపు అభిప్రాయాలేమిటో ఇక్కడి వారికి అట్టే తెలియదు. భారతదేశానికి కామన్వెల్త్‌ద్వారా ఈ దేశంతో సన్నిహిత సంబంధంవున్నప్పటికీ జనసామాన్యానికి భారతదేశం గురించి బహు తక్కువ తెలియటం విచారకరం. ఇండియా లీగువారూ ఇక్కడ వుంటున్న భారతీయులూ. ఈ దేశం చూడవచ్చే భారతీయులూ అంతా ఈ విషయంలో శ్రద్ధవహించి భరతదేశం గురించి ఇక్కడి వారికి బాగా తెలిసేటట్లు చేయాలి.

ఈ సారి ఇక్కడికి వచ్చినప్పుడు నేను ఏ సభలకూ, సమావేశాలకూ వెళ్ళదలచలేదు. ఇండియా లీగు వి యంలో మాత్రమే ఒప్పుకొన్నాను. అందుకు కారణం మా నాన్నగారు ఈ దేశం ఎప్పుడు వచ్చినా ఈ లీగు అధ్యక్షురాలు ఉన్నప్పుడూ వుండేవారు. నేను ఇక్కడికివచ్చి చాలా సంవత్సరాలైంది. ఇన్నాళ్ళ ఈ పోలులో జరుగుతూ వెనుకటి సంతు ఎన్నో జ్ఞాపకం వచ్చాయి. భారతదేశం స్వాతంత్ర్యం కావటం ఎంత ముఖ్యమో ఇక్కడి వారికి చెప్పేందుకు ఈ కాన్వే హాలులో ఎన్నో సభలు జరిగాయి. ఇప్పుడు ఈ లీగు చేయవలసిన పని అయిపోయిందనుకోరాదు. భారతదేశపు అభిప్రాయాలను బ్రిటిష్‌వారికి తెలియజేయటానికి ఈ లీగుకు ఏదైనాసహాయం కావాలన్నే ఆ విషయం మాట్లాడుకోవచ్చు.

భారతదేశంలో వస్తున్న ముఖ్యమైన మార్పు ప్రజల కృషిధర్మంలో వస్తున్న మార్పు. మూఢ విశ్వాసాలుపోయి నూతన భావాలు పాదుకొంటున్నాయి. స్త్రీలలో గొప్ప మార్పు వస్తోంది. దేశాభివృద్ధికి వాడు ఎన్నో విధాల దోహదం చేస్తున్నారు. అక్కడక్కడ వెర్రికజ్జాలువున్నా జాతీయతాభావం ఏర్పడుతోంది.

మనదేశపు వైశాల్యం దానికున్న అనంత్యాక సమస్యలు దృష్టిలో పెట్టుకొని చూస్తే అది ఎదుర్కొంటున్న చిక్కులు చెప్పుకోదగినవేమీకావు. ప్రతివారూ సరియైన మార్గాన్నే చదువుతున్నారు. ఆదేశం చక్కని సమస్యలన్నిటినీ పరిష్కరించుకోగలదూ అందుకు అన్యదేశాలలోని భారతీయుల సహకారం లభిస్తుందని అశిస్తాను.

భారతదేశం ఒకానొక్కప్పుడు తన సమస్యల పరిష్కారంలో నిమగ్నమయింది. ప్రపంచంలో సముచిత కార్యాలన్నిటికీ నైతికంగానూ, ఇతరత్రానూ మద్దతునిస్తూ వుండగలదు.

ఇండియా లీగు అధ్యక్షుడు రెజినాల్డ్ సి కెన్నన్ తమ కార్యకలాపాలను సంగ్రహంగా తెలియజేశారు. లండన్లోని టావిస్టాక్ చౌకులో మహాత్మాగాంధి విగ్రహం ప్రతిష్ఠించ సంకల్పించాని, జవహర్లాల్ నెహ్రూ కాంక్ష సంవత్సరాలక్రితం దానికి శంకుస్థాపన చేశారని ఆయన చెప్పారు. ఇప్పటికి వెయ్యి పౌనులు రాము పోగుపేశారని, ఇంకా మూడువేలు అవసరమని ఆయన అన్నారు.

### కృశ్చేవ్‌వంటి కుట్రదార్లు మనవారట

#### మావ్ ఆర్భాటం

పెకింగ్, జులై 14: ప్రభుత్వంలోగాని పార్టీలోగాని కృశ్చేవ్‌వంటి కుట్రదారులు, అధికార కాంక్షలవారు ఏ స్థాయిలోనూ ప్రవేశించకుండా గట్టిజాగ్రత్త వహించాలని చైనా కమ్యూనిస్టు అధినేత శ్రీ మావో తమ అనుచరులకు రాబోయేరోజు వారికి ఒక హెచ్చరిక చేశారు. చైనాలో ధనికవాద – సోషలిస్టు వర్గాలమధ్య పోరాటం శతాబ్దమో కొన్ని శతాబ్దాలో సాగవచ్చునని సూచించారు.

కృశ్చేవ్ మాస్కోపు కమ్యూనిజంపై నికిత విమర్శలో 15 అంశాలతో వెలువడిన వ్యాసంలో ధనికవాద పునరుద్ధరణ నివారించడానికి శ్రీ మావో సిద్ధాంతాలను వివరించారు. చైనా కమ్యూనిజం భవిష్యత్తు గురించి మావో అలోచనలను పేర్కొన్నారు. ఈ సూత్రాలు, దృక్పథాలు అన్ని కమ్యూనిస్టు దేశాలకు వర్తింపజేయబడుతున్నవని కూడా ఇందులో స్పష్టం చేయబడింది.

గత రెండేండ్లలో చైనాలో వర్గ చైతన్యం గురించిన విద్యాబోధ, వర్గ పోరాటం, తీవ్రతరమైనవి. అట్టి రాజకీయ పరిణామాల సంగ్రహ సమీక్షయే ఈ వ్యాసంగా కనపడుతుంది. అవి ఇంకా అభివృద్ధి తంగా సాగవచ్చునని, అందుకు గుర్తుగా ఈ వ్యాసం ప్రమరితమైనదని పరిశీలకులు భావిస్తున్నారు. జీవన పరిస్థితులు మెరుగయినా నిస్వార్థత్మక చైతన్యి, ధీరత, సంకల్పబలం నడవన నాయకుల అభిప్రాయంగా ఈ వ్యాసం సూచిస్తోందని అంటున్నారు.

1957 లో మాస్కోపై జరిగిన సిద్ధాంతాలు, ఉద్యమం వలెనే ఇప్పుడుకూడా అట్టి ఉద్యమానికి ఈ వ్యాసం ఒకసూచనగా వుండవచ్చునని భావించబడుతున్నది.

మావో కొత్తప్రకారం చైనా సైన్యాన్ని, భద్రతాదళాలను, కమ్యూనిస్టుపార్టీ అదుపులో వుంచాలని ఈ వ్యాసం సూచిస్తోంది.

### ఇరాక్‌లో భీమాకంపెనీలు బ్యాంకులు జాతీయం

బాగ్దాద్, జులై 14: ఇరాక్‌లో భీమా కంపెనీలు, బ్యాంకులను జాతీయంచేస్తూ ప్రధాని తీర్మానమేస్తూ ఒకటి జారీచేశారు. ఇందువల్ల 9 బ్యాంకులు జాతీయం కాగలవని తెలియవస్తున్నది.

ఇంతేగాక ఉక్కు, సిమెంటు, తివాసీలు, జవుళిమిల్లులు, పీపెట్లు, సబ్బులకంపెనీలు మొదలైనవాటిని గూడా ఈ ఉద్యోగ పరిధిలోకి వస్తుంది.

జాతీయం చేయబడే వ్యవస్థలను విధ్వంసం చేసినవారికి యావజ్జీవ కారావాసమేగాక, మరణశిక్షగూడా విధించవచ్చు.

### పి. వి. జి. రాజుకు సెలవు మంజూరు

హైదరాబాదు, జులై 15: విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అస్వస్థులుగా ఉన్నందున ఆయన సభకు హాజరుకాకపోవడంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు అనుమతించింది. ప్రభుత్వ విప్ శ్రీ ఎం. వి. పి. సుబ్బరాజు శాసనసభ నియమాలలోని 265 వ నియమంక్రింద ఈ తీర్మానాన్ని ప్రతిపాదించగా సభ దానిని ఏకగ్రీవంగా ఆమోదించింది. సభాపతి శ్రీ బి. వి. మబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.

## ఎకౌంటెంట్ జనరల్ వారి కార్యాలయము

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

ఎకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు, మరియు డిప్యూటీ చీఫ్ ఆడిటర్, సెంట్రల్ రైల్వే నికింద్రాబాదు, వారి కార్యాలయములలో అప్పర్ డివిజన్ క్లర్కులు, స్టెనోగ్రాఫర్లు మరియు లోయర్ డివిజన్ క్లర్కుల ఉద్యోగములకొరకై కామన్ సెలెక్షన్ లిస్టులలో యుంచబడుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు (i) భారత పౌరులుగాని లేక సిక్కిం ప్రజలుగాని లేక (ii) నేపాల్ మరియు భూటాన్‌యొక్క ప్రజలుగాని లేక (iii) భారత దేశములో స్థిరపడి ఉద్దేశ్యంతో 1962 జనవరి 1వ తేదీకి ముందుగా టిబెట్టునుండి ఇండియాకు వచ్చిన శరణార్థులు, లేక పాకిస్తాన్‌నుండి వలసవచ్చిన భారతీయులు అయివుండవలెను. (ii) మరియు (iii) తరగతులకు చెందు వ్యక్తులు భారత ప్రభుత్వముచే జారీచేయబడిన యోగ్యతా పత్రములను గాలు చేయుదురు. పాకిస్తానునుండి వలసవచ్చిన వారు ఒక సంవత్సరము పైగా మాత్రమే వారు భారత పౌరత్వము పొందుటకై ఆధారపడి ఉద్యోగమున కొనసాగింపబడుదురు.

ఇతర విషయములు సమానముగానున్న పక్షి స్థితిలో, (ఎ) ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ డిపార్టుమెంటు మరియు డిపార్టుమెంటు యొక్క సెక్రటేరియట్ కాబడిన ఉద్యోగులు, (బి) ఎస్టాబ్లిష్‌మెంటును సామాన్యముగా తగ్గించుట కొరకుగాని, లేక ఎక్కువ అయినట్లు ప్రకటింపబడినందున గాని, రిక్రూటు కాబడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులు, (సి) వృత్తికోల్పోయిన టెక్నికల్ వర్కర్లకులు మరియు కేంద్ర ప్రభుత్వముచే అనుమతింపబడి, ప్రభుత్వ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో రిజిస్టర్ కాబడిన వ్యక్తులు, ముందునుగా తెలిపిన యితర తరగతులవారికి ప్రాధాన్యత యివ్వబడును. భారీలో 14.13% షెడ్యూల్డు కులములవారికిని, 3.68% షెడ్యూల్డు తెగల వారికిని, కేటాయింపబడినవి.

**వయః పరిమితులు:** అప్పర్ డివిజన్ క్లర్కులకు: 17-10-1964 తేదీ నాటికి అభ్యర్థులకు 24 సంవత్సరములకు పైనను, మరియు 18 సంలకు లోపునను వయస్సు వుండరాదు. స్టెనోగ్రాఫర్లు మరియు లోయర్ డివిజన్ క్లర్కులకు అభ్యర్థులు తేదీ 17-10-64 నాటికి 21 సంలకు మించకుండును మరియు 18 సంలకు తక్కువ గానుండరాదు వయస్సు కలిగి యుండవలెను. ఈ క్రింద తెలిపిన విధముగా ఆ యా విషయములలో గరిష్ట వయః పరిమితి సడలింపబడును.

(i) షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు మరియు వృత్తి కోల్పోయిన వర్కర్లకులకు 5 సంలకు, (ii) లోయర్ డివిజన్ క్లర్కులు ఉద్యోగములకు దరఖాస్తు చేయు ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్సు డిపార్టుమెంటులోక్కు లోయర్ డివిజన్ క్లర్కులకు (ఆ గ్రేడులో మొత్తము సర్వీసుకు పరిమితము) 4 సంలకు, (iv) స్టెనోగ్రాఫర్ల ఉద్యోగములకు దరఖాస్తు చేయు పూర్వపు పోర్టుగీసు డయ్యూలో నివసించువారికి 3 సంలకు — ఈ కేడరులో ఉద్యోగములలో నియమించుట ఒక పోటీ పరీక్షద్వారా జరుగును, (v) కొన్ని నిబంధనలపై ఆధారపడి, రిక్రూటు కాబడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సడలింపు చూపబడవచ్చును.

**జీతము:** అప్పర్ డివిజన్ క్లర్కులు మరియు స్టెనోగ్రాఫర్లకు: రూ. 130-5-160-8-200-ఇబి-8-256-ఇబి-8-280-10-300 మరియు, సాధారణ అలవెన్సులు. లోయర్ డివిజన్ క్లర్కులకు: రు. 110-3-131-4-155-ఇబి-4-175-5-180 మరియు సాధారణ అలవెన్సులు. అప్పర్ డివిజన్ క్లర్కుల విషయమున, వారు ఒక సంవత్సరకాలము తరువాత డిపార్టుమెంటల్ పరీక్షను ప్యాసయినయెడల జీతము రూ. 150/-కు హెచ్చింపబడును. స్టెనోగ్రాఫర్లు, జనరల్ యింగ్లీషులో ఒక పరీక్షపైనను, మరియు నిమిషమునకు 120, 100 మరియు 80 పదముల చొప్పున చేయబడు డిక్టేషను పరీక్షలను అన్నింటిని గాని, లేక ఏదియైనగాని ట్రాన్స్‌క్రిప్షన్ చేయుట పైనను ఆధారపడి, ఉద్యోగమున నియమింపబడుదురు. ఈ పరీక్ష పోటీ పరీక్ష, కాని షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల వారికి మాత్రము ఇది అర్హతను కలిగించు పరీక్ష మాత్రమే! నిమిషమునకు 80 పదముల చొప్పున తక్కువ వేగముతో పరీక్షను ప్యాసయిన అభ్యర్థులు, నిమిషమునకు 120 మరియు 100 పదముల వేగమున పరీక్షలో ప్యాసయిన అభ్యర్థులు, నిమిషమునకు 80 పదముల మాత్రమే జాబితాలో చేర్చబడుదురు.

అభ్యర్థులు ఉద్యోగమున నియమింపబడిన మీదట నిమిషమునకు 120 పదములు వేగములో పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు వారుగు అడ్వాన్సు ఇంక్రిమెంట్లును, నిమిషమునకు 100 పదముల వేగము పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు రెండు అడ్వాన్సు ఇంక్రిమెంట్లును యివ్వబడుదురు. ఉద్యోగమున నియమింపబడిన స్టెనోగ్రాఫర్లు, రెండు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు యివ్వబడిన వారును, లేక అడ్వాన్సు ఇంక్రిమెంట్లు అసలు యివ్వబడనివారును, ఉత్తరోత్తరా మరల నాలుగు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు పొందుటకై మొత్తము రెండు అవకాశములు యివ్వబడుదురు. నిర్ణీతమైన డిపార్టుమెంటల్ పరీక్షను ప్యాసయినమీదట యింకను ఉన్నతమైన ఉద్యోగములకు ప్రమోషన్ వచ్చుటకు మంచి అవకాశములు గలవు.

**విద్యార్హతలు:** అప్పర్‌డివిజన్ క్లర్కులకు కనీసపు విద్యార్హత ఒక యూనివర్సిటీ డిగ్రీ, స్టెనోగ్రాఫర్లకు ఏ ఇండియన్ యూనివర్సిటీ నుంచిగాని కనీసము రెండవ డివిజనులో మెట్రిక్యులేషను పరీక్ష లేక దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైయుండి, షార్ట్‌హాండునందు నిమిషమునకు 100 పదములోనూ, టైపు రైటింగునందు 40 పదముల స్పీడును వుండవలయును. లోయర్ డివిజన్ క్లర్కులకు యే ఇండియన్ యూనివర్సిటీ నుంచిగాని మెట్రిక్యులేషన్ పరీక్ష లేక దానికిసమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలయును. కాని టైపింగునందు నిమిషమునకు 40 పదముల వేగముగలవారికి ప్రాముఖ్యత యివ్వబడును. ఇతర విషయములు సమానముగనుండి ఎక్కువ అర్హతలుగలవారికి ప్రాముఖ్యము ఇవ్వబడును. దరఖాస్తులను ఈ క్రింది వివరములతో అభ్యర్థులు స్వదస్తూరీలో ఇంగ్లీషునందు వ్రాసి, కవరుపై "Application for appointment as UDC / Stenographer / LDC" అని వ్రాసి అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్-22 (హోదా పేరున) పంపవలయును. దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ **31-7-64.** ఇప్పటికే ఉద్యోగములోనున్న వారు తమ అధికారుల ద్వారా దరఖాస్తు చేయవలయును. అట్లు పంపుటకు ఆలస్యమగునని తలచిన వేరుగా ముందుగనే ఒక కాపీని పంపవచ్చును. అపెక్షించు చేయబడిన వయస్సు, విద్యార్హతల కాపీలను దరఖాస్తుతోపాటు పంపవలయును. ఇవి తిరిగి యివ్వబడవు. షెడ్యూలు కులము/తెగల అభ్యర్థులు అపెక్షించేయబడిన కమ్యూనిటీ సర్టిఫికేటులయొక్క కాపీని తప్పక జతచేయవలయును.

1. దరఖాస్తుచేయుచున్న ఉద్యోగముపేరు (2) అభ్యర్థి పేరు (ఏడి అక్షరములలో) (3) తండ్రి పేరు (4) పోస్టులనిరునామా (5) నేషనాలిటీ మరియు మతము (6) కులము (షె. కు., షె. తె. వారికి మాత్రము.) (7) విద్యార్హతలు: పాసయిన సంలరము, మార్కులు, పొందిన క్లాసు, (గ్రూపు సబ్జక్టులలో వచ్చిన సరాసరి మార్కులు. (8) పుట్టిన తేది, స్థలము. (9) మాతృభాష (10) తెలిసిన యితర భాషలు (11) పనుకటి అనుభవము యేదైన యున్నచో. (12) ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి రిజిస్టరు నెంబరు. (13) ఇతర వివరములు యేవైన వున్నచో.

అభ్యర్థులు తమ స్వంత ఖర్చుపై ఇంటర్వ్యూకు ((వ్రాత పరీక్ష / టైపు పరీక్ష స్టెనోగ్రాఫర్లకు/లోయర్ డివిజన్ గుమాస్తాలకు) హైదరాబాదునకు వచ్చుటకు సంసిద్ధులై యుండవలెను.

షెడ్యూలు కులము / తెగల అభ్యర్థులకు కొన్ని నిబంధనలమేరకు కనీసపు ప్రయాణపు ఖర్చులు తిరిగి యివ్వబడును. అభ్యర్థుల నుంచి ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. వివిధమైన కాన్వాసింగు చేసినను అభ్యర్థి అనర్హుడుగ పరిగణింపబడును.

DA - 29(95)/64

## * వర్గ ప్రకటనలు *

### ఏజెంట్లు కావలెను

తివాసీలు, బెడ్ షీట్లు మరియు సిల్కు గుడ్డలకు కమిషన్ ఏజెంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి: Balan Textiles. Bhavani P.O., S.I.

### కారు అమ్మకము

చౌకా మంచి కండిషన్‌లోనున్నట్టి 1958 మోడలు హిందుస్థాన్ ఎంబాసిడర్ అమ్మబడును. సుమారు 82000 మైళ్ళు ప్రయాణించినది. కావలసినవారు అడ్మిన్ స్టేటివ్ ఆఫీసర్, అడ్మిన్ స్టేటివ్ స్టాఫ్ కాలేజి, బేగంపేట్, హైదరాబాదు-4 వారికి జూలై 31 తేదీలోగా వ్రాయవలెను. ఫోన్ నెం. 32054

### టెండరు నోటీసు

**కమలాపురం పంచాయితీ**

(కడప జిల్లా)

కమలాపురం పంచాయితి యేరియా యందు వున్న కమలాపురం - పుట్లంపల్లి రోడ్‌కు గ్రావెలు వేయుట. ఎస్టిమేటు రు. 5000. ధరావతు రు. 250. ఇతర వివరములు పంచాయితి పనిచేయు కాలములో తెలుసుకోవలెను. సీలువేయబడు టెండర్లు 25 తేది సా॥ 3 గంటల వరకు తీసుకొనబడును. ధరావతు లేని టెండర్లు నిరాకరించబడును.

(సం) వి. వి. శీలయ్య,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
11-7-64. కమలాపురం పంచాయితి.

### ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు

**సోషియాలజినందు ఎం.ఏ. డిగ్రీ**

(రెండు సంవత్సరములు)

ఈ యూనివర్సిటీకి సంబంధించిన బి.ఏ., సోషియల్ సైన్సెస్‌లోను లేక హ్యూమానిటీస్‌లోను పాసయినవారు లేక బి.ఎల్. పాసయిన వారికి లేక వీటికి సమానమైన గుర్తింపబడిన యితర యూనివర్సిటీ పరీక్షలో పాసయినవారికి రెండు సం॥ముల కోర్సు. I లేక II వ తరగతితో బి.ఏ. డిగ్రీ కలవారికి ప్రాముఖ్యము యివ్వబడును. ఇందులో చేరిన సబ్జక్టులు:

1. ఎలిమెంట్స్ ఆఫ్ సోషియాలజీ:
2. జనరల్ ఆంథ్రోపాలజీ:
3. సోషియల్ సైకాలజీ:
4. హిస్టరీ ఆఫ్ సోషియల్ థాట్:
5. మెథడ్స్ ఆఫ్ సోషియల్ రిసర్చ్:
6. సోషియల్ స్ట్రక్చర్ అండ్ చేంజ్:
7. సోషియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్ ఇండియా:
8. క్రింది వాటిలో ఏదేని ఒకటి:
   (i) రూరల్ సోషియాలజీ:
   (ii) అర్బన్ సోషియాలజీ:
   (iii) ఇండస్ట్రియల్ సోషియాలజీ:
   (iv) క్రిమినాలజీ.

దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది 25-7-64. దరఖాస్తు ఫారములు ప్రిన్సిపల్, యూనివర్సిటీ కాలేజీలు, వాల్తేరువారికి రు. 1/- విలువ గల పోస్టులు అర్థరు పంపి పొందవచ్చును. ప్రిన్సిపాల్.

# రాష్ట్ర వార్తలు

## సమితుల ఎన్నికల పునరుద్ధరణ చర్య

### గుంటూరుజిల్లా స్వతంత్ర పార్టీవారి నిరసన

గుంటూరు, జూలై 13: పంచాయతి సమితుల ఎన్నికలపై హైకోర్టు తీర్పును తప్పించే వ్యవహారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం తగదని హెచ్చరిస్తూ గుంటూరు జిల్లా స్వతంత్రపార్టీవారు ఒకతీర్మానం చేశారు. పంచాయతీ చట్టంలో సవరణ ద్వారా చట్టవిరుద్ధంగా ఏర్పడిన సమితుల ఎన్నికలను చట్టానికి అనుకూలంగా మార్పు చేసి ప్రజాస్వామ్య సంస్థలలో చెడ్డ సాంప్రదాయాలను నెలకొల్పనలదని కూడా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇక్కడ జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యదర్శి శ్రీ బి.వి. శివయ్య అధ్యక్షతను జరిగిన సమావేశంలో జిల్లా అంతటినుంచి వచ్చిన 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ గొతు అచ్చన్నగారు కూడా హాజరైనారు.

ప్రధాని శ్రీ నెల్లూరి శ్రీ చెరుకువాడ నరసింహం పంతులు గార్ల మరణానికి సంతాపం తెలుపుతూ ముందుగా ఒక తీర్మానం చేశారు. తర్వాత శ్రీయుతులు అచ్చన్న శ్రీ ఎం. చిన నాగయ్య, శ్రీ బి.వి. శివయ్యగార్లు ప్రసంగించారు.

ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరగడం పట్ల ఈ సభ వారు తమ సంతాపం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వెంటనే తన నిల్వలను మార్కెట్‌కు విడుదల చేసి ధరలు పెరగకుండా ఆరికట్టాలని కోరారు.

17 వ రాజ్యాంగ సవరణను కాంగ్రెసు పార్టీ పార్లమెంటులో ఆమోదించిన తీరుకు సభ వారు నిరసన తెలియజేశారు. తమ సత్యాగ్రహంలో పాల్గొన్న 700 మంది సత్యాగ్రహులకు అభినందనలు తెలియజేశారు. ఈ చట్టం పై రైతులలో ఇంకా ప్రచారం చేయాలన్నారు.

## శ్రీకాకుళం జిల్లాపరిషత్ ప్రధానోపాధ్యాయులవిజ్ఞప్తి

శ్రీకాకుళం, జూలై 14: నెలకొల్పబడిన సంవత్సరములైన ఉన్నత పాఠశాలకు బృహత్పత్రకాన్ని జిల్లా పరిషత్ వారు మంజూరు చేసి, నూతన భవనాలను నిర్మించాలని, సైన్సు లెక్చరు బోధించే అసిస్టెంటులను, పండితులను వెంటనే నియమించాలని, జిల్లా బోర్డు సర్వీసునుండి వచ్చినవారికి ప్రొబేషన్ డిక్లేర్ చేసి సత్వరమే 'స్కేలు' ప్రవేశపెట్టవలసిందిగాను కోరుతూ ఈ నెల 6,7 తేదీలలో ఇక్కడ జరిగిన శ్రీకాకుళం జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుల వార్షిక సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్.కె. మురళీధరరావు అధ్యక్షత వహించారు. పరిషత్ కార్యదర్శి శ్రీ కై. అప్పారావు, ఉప కార్యదర్శి శ్రీ కె. కృష్ణమూర్తి, విజయనగరం డి.ఇ.ఒ. శ్రీ ఏ. గోపాలరావుగార్లు ప్రధానోధ్యాయుల చర్చలలో పాల్గొన్నారు.

స్కూలు కమిటీలు ఇచ్చిన విరాళాలమేరకు జిల్లా పరిషత్తు వెంటనే పాఠశాలలకు పరికరాలను ఇవ్వాలని కోరుతూ కూడా పై సమావేశం తీర్మానించినది. (స్వ.వి.)

## అయ్యవారి రుద్రవరం పంచాయతీ

ఆకీడు, జూలై 14: కృష్ణా జిల్లాలోని అయ్యవారి రుద్రవరం గ్రామ పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ గుడిపాటి సీతారామయ్య ఉపాధ్యక్షుడుగా శ్రీ కుంచే సుబ్బారెడ్డి ఎన్నికైనారు. సభ్యులు: శ్రీమతి నారగాని కన్నూరి బాయమ్మ, శ్రీ కరేటి రాములు, శ్రీ మున్నలూరి కుటుంబరావు, శ్రీ పావురాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీ పాతురెడ్డి తాతయ్య.

## కాకినాడ మాధ్వసభ సమావేశము

కాకినాడ, జూలై 14: పెజావర్ మఠాధిపతి (ఉడిపి) శ్రీ విశ్వేశ తీర్థస్వామీజీ ఇక్కడికి వచ్చిన సందర్భంగా గత బుధవారం స్థానిక 'మాధ్వసభ' భవన ఆవరణలో సభ జరిగినది. కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ, స్వామీజీకి, సదస్యులకు స్వాగతం చెప్పారు.

స్వామీజీ మాట్లాడుతూ, ప్రతివారూ దైవభక్తి తత్పరులై తమ విధులను నిర్వహించ అన్నారు. మాధ్వయువకులైన విద్యార్థులకు సహాయం చేసేందుకు, సంఘ వ్యతాధ్యయనాన్ని పెంపొందించేందుకు స్థాపించబడిన 'అఖిల భారత మాధ్వ మండల్' లో ప్రతి వారు సభ్యులై తోడ్పడాలని స్వామీజీ విజ్ఞప్తి చేశారు.

గత మంగళవారంనాడు స్వామీజీ ఇక్కడకు రాగానే వారికి శ్రీయుతులు బి. రామచంద్రరావు, ఎం. నారాయణరావు, ఎం. గోపాలకృష్ణరావు, రామచంద్రాచార్, పద్మనాభరావు తదితరులు స్వాగతంచెప్పి, ఊరేగింపుగా తీసుక వెళ్లారు. గురువారంనాడు శ్రీ మధ్వాచార్యుల "ద్వైత వేదాంతమను"ను గూర్చి స్వామీజీ ఉపన్యసించగా, వారి ఉపన్యాసమును శ్రీ గోవిందచార్యులు తెలుగులో అనువదించారు. శ్రీ కృష్ణాజీ వందన సమర్పణ చేశారు. (ఒ. వి.)

## కాకినాడ ఆస్పత్రి

కాకినాడ, జూలై 13: కాకినాడ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటుగా డాక్టరు. కె. కోదండరామయ్య (ఎం.డి.) రంగరాయ మెడికల్ కాలేజీలో ప్రొఫెసరుగారు నియమించబడ్డారు. వారు ఈ మధ్యనే బాధ్యతలు స్వీకరించారు.

## బందరులో బియ్యం చిల్లర అమ్మకాలు

### మిల్లర్ల చే ప్రారంభం

బందరు, జూలై 14: బందరులో మిల్లర్లు స్వయంగా వాడకందార్లకు బియ్యం విక్రయాన్ని నిన్నటినుంచి ప్రారంభించారు.

జిల్లా కలక్టరు కార్యాలయంలో నిన్న జరిగిన మిల్లర్ల సమావేశంలో కలక్టరు శ్రీ బి. ఆర్. నాయర్‌పు మిల్లర్లు (1) కొద్దిగా ధర పెంపుకు (కిలో) 60 పైసల నుంచి 62 పైసలకు) ప్రభుత్వం అంగీకరించడం అవసరమని, (2) ఇలా అంగీకరిస్తే నుంచి రకం సరుకు లామే వాడకందార్లకు విక్రయించగలమని, (3) ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు చౌక డిపోలకు సప్లయి చేయడంవల్ల నష్టంవస్తున్నందున సప్లయి చేయలేని స్థితిలో ఉన్నామని అభ్యర్థించినట్టు తెలుస్తున్నది.

అయితే ధరలు పెంచడం అనేది ప్రభుత్వ వ్యవహారమని, మిల్లులు నిర్ణీత ధర ప్రకారం చౌక డిపో వారికి సరఫరాచేసి తీరాలని, కిలో 60 పైసలు చొప్పున వాడందార్లకు మిల్లులు కూడా అమ్ముకోవచ్చునని జిల్లా కలెక్టరు స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

నిన్నటి ఉదయం మిల్లర్లు టోకుగా వేలంపాటలు నిర్వహించి, మిల్లులవద్దనే వాడకందార్లకు బియ్యం అమ్మడం ప్రారంభించారు.

దీనిని గురించి చౌక డిపోదార్ల ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, డిపోలకు సరఫరా విషయంలో జిల్లా అధికారులు తగిన శ్రద్ధ అధికారం చూపకపోవడం అనేది కొన్ని వారాలుగా సాగిపోతున్నదని, కొన్ని డిపోలు మూతపడినవని, ఇప్పుడు మిల్లర్లు తాము అమ్మకం చేయడమనేది అసలు చౌక డిపోలు అక్కర లేదనే వాతావరణాన్ని సృష్టించడానికి చేసిన ఎత్తు అని వ్యాఖ్యానించారు.

### ధరలస్థాయి సమస్య

మద్రాసులో ఈవారం జరిగిన అధికారుల సమావేశంలో బియ్యం ధరలు నిర్ణయం కావలసివస్తే, ధరలు మళ్లీ పెరిగే సూచనలు కనబడుతున్నవి. బిల్లు 40నుండి 44 రూ. లకు ఇస్తున్న సరుకులు మాత్రం 50 నుండి 52 వరకు జరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు.

కేరళలో ధరలు బస్తాకు 4 రూ. చొప్పున పెరిగినవని, కేరళ వర్తకులు ఇప్పుడు ఎంత ధర అయినా ఇచ్చి బియ్యం కొనేందు చేయడానికి సిద్ధపడుతున్నారని చెబుతున్నారు. దినినిబట్టి 74 కిలోల బస్తా కేరళలో 70 రూ. ల వరకు, ఆంధ్రలో 60 రూ. వరకు పెరగవచ్చునని అంచనాలు వేస్తున్నారు.

## అవసరవస్తువుల ధరల పెరుగుదల

### కేంద్ర కిసాన్ సమితి ఆందోళన

విజయవాడ, జూలై 14: అవసరవస్తువుల ధరలు పెరిగిపోతున్నందుకు నిన్న ఇక్కడ జరిగిన అఖిల భారత కిసాన్ సభ తాలూకు కేంద్ర కిసాన్ సమితి సమావేశము ఆందోళనను వెలిబుచ్చినది. ధరల పెరుగుదలను ప్రభుత్వము అదుపు చేయులేకపోయిందని ఈ సమావేశము ఆరోపించినది.

ధరల అదుపుకు చర్యలను రూపొందించే టప్పుడు కిసాన్ సభలకు, వ్యవసాయ కార్మికుల యూనియన్‌లకు, తదితర ప్రజా సంస్థలకు ప్రాతినిధ్యము ఇవ్వాలని పై సమావేశము కోరిందనీ, ఆంధ్రప్రదేశ్‌లో భూమి శిస్తు వ్యతిరేకాందోళన సందర్భంగా సత్యాగ్రహులపై పెట్టిన కేసులన్నిటిని ఉపసంహరించుకోవలసిందిగాను, సత్యాగ్రహులందరినీ విడుదల చేయవలసిందిగానూ సమావేశము కోరినదనీ, ప్రధాన కార్యదర్శి శ్రీ జగ్జీత్ సింగ్‌లియాల్‌పురీ చెప్పారు.

సమావేశానికి శ్రీ ఏ. కె. గోపాలన్ (ఎం. పి) అధ్యక్షత వహించారు.

## కర్నూలు పురపాలక సంఘం ఎన్నికలు

### కౌన్సిలర్ల విజ్ఞప్తి

కర్నూలు, జూలై 14: కర్నూలు పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేయుటకు వీలు కలిగించాలని గత శుక్రవారం కొందరు కౌన్సిలర్లు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. పి. తిమ్మారెడ్డిని కోరారు.

పురపాలక సంఘాలలో కూడా కాంగ్రెసు తరపున పోటీ చేయడము సమంజసమేనని, అయితే పి. సి. సి. అధ్యక్షునితో, ముఖ్యమంత్రితో సంప్రతించిన తరువాత చెబుతానని శ్రీ తిమ్మారెడ్డి చెప్పినట్లు తెలుస్తున్నది.

## మచిలీపట్నంలో సైకిల్ రిక్షాల సమ్మె

మచిలీపట్నం, జూలై 14: మచిలీపట్నంలో నేడు సైకిలురిక్షాలను రోడ్డుమీదికి తీసుకునిరాలేదు. సైకిల్‌రిక్షాలు నడిపే వారు యజమానులకు తాము చెల్లించవలసిన బాడుగను 225 పైసలనుండి 150 పైసలకు తగ్గించాలని కోరుతూ ఈ సమ్మెచేశారు.

రిక్షాలు నడిపేవారి సహకార సంఘానికి చెందిన మొత్తం 50 రిక్షాలను కూడా నేడు నడపలేదు.

రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, క్వీన్‌మేరీ కళాశాల స్వర్ణోత్సవభవనానికి శంకుస్థాపన చేయటానికి 14 సాయంత్రం కళాశాలవద్దకు వచ్చినప్పుడు, వ్యవస్థాపక ప్రధానాధ్యాపకురాలు మిస్ డిలాహే స్వాగతం చెప్పారు. కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంనుకూడా చిత్రంలో చూడవచ్చు.

## కృష్ణా జిల్లాలో తహాలా వసతులు

### ఆదనంగా 25 బ్రాంచి ఆఫీసులు

హనుమాన్ జంక్షన్, జూలై 13: ఈ సంవత్సరంలో కృష్ణా జిల్లాలో కొత్తగా 25 బ్రాంచి ఆఫీసులు 4 సబ్—పోస్టాఫీసులు ఏర్పాటు చేయగలమని జిల్లా పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ ఎం.ఎ. హాదీ ఇక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు. ఇక్కడ ఇటీవల ఏర్పాటు చేసిన సబ్—తహాలా ఆఫీసును తనిఖీ చేసే నిమిత్తం వచ్చారు. టెలిగ్రాఫ్ ఆఫీసు కూడా ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## మార్కెట్ ధరలు

### హైదరాబాదు

హైదరాబాద్, జూలై 15: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

| | |
|---|---|
| 11. తెల్ల జొన్నలు | 62/64 |
| 12. వాసి జొన్నలు | 51/55 |
| 13. పచ్చ జొన్నలు | 51/54 |
| 14. పసుపు | 140/150 |
| 15. కందులు | 85/88 |
| 16. ఎర్రకందులు | 80/83 |
| 17. పెసలు | 74/87 |
| 18. మినుములు | 64/66 |
| 19. శనగలు | |
| 20. శనగలు | 67.50/68 |
| 21. ఉలవలు | 44/45 |
| 22. బీట్లము | 75/100 |
| 23. మిర్చి | 130/190 |
| 24. చింతపండు | 60/107 |
| 25. ఉల్లిగడ్డ | 22/24.75 |
| 26. గోధుమలు | 95/100 |
| 27. ఎర్రగోధుమలు | |
| 28. మక్క గోధుమలు | |
| 29. కుసుమలు | 69/70 |
| 30. నువ్వులు | 130/150 |
| 31. ఇలాతి పలుకు చిన్నవి | 100/110 |
| 32. ఇలాతి పప్పు పెద్దది | 134/138 |
| 33. ఆముదాలు | 72/73 |
| 34. పత్తి గింజలు | 38/48 |
| 35. నూనె | 25.00 |
| 36. పెద్ద కందిపప్పు | 122/125 |
| 37. చిన్న కందిపప్పు | 114/117 |
| 38. పెసరపప్పు | 90/91 |
| 39. శనగపప్పు | 114/118 |
| 40. సీన శనగపప్పు | 76/82 |
| 41. మినపప్పు | 96/99 |
| 42. లంక పప్పు | |
| 43. ధనియాలు | 205/215 |
| 44. ఇలాతికాయ. | |

### వెండి మార్కెట్

హైదరాబాద్, జూలై 15: నముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 42080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 245—00
2. వెండి 10 గ్రాములు రు. 2—50

### మద్రాస్ మార్కెట్

**వెండి ధరలు**

మద్రాసు, జూలై 15:

| | |
|---|---|
| వెండి కిలోగ్రాం | రు. 254.00 |
| వెండి చిల్లరధర (10 గ్రాములు) | రు. 2.75 |

**వేరుశనగ నూనె**

మద్రాసు: గిడ్డంగివద్ద చిల్లరగా

| | |
|---|---|
| (100 కిలోగ్రాములు) రెడి | రు. 245 |
| **వేరుశనగ పిండి** | |
| (72 కిలోగ్రాముల బస్తా) | రు. 35.00 |
| **ఆముదం** | |
| (100 కిలో గ్రాం) | |
| తిరువత్తూరు | రు. 158.00 |
| **వేరుశనగ కాయలు** | |
| 80 కిలోగ్రాం | |
| బోల్డు | |
| సుపీరియర్ | |
| కోడై పట్నాణి | రు. 102 |
| **కొబ్బరినూనె** | |
| (16.5 కిలోగ్రాం) | |
| క్వలన్ యం. యస్. | రు. 49.00 |
| ఆరోప్ | రు. 48.00 |
| రాజా | రు. 48.00 |

## 'విశ్వజనీనతకు మానసిక వికాసానికి విద్య తోడ్పడాలి'

### క్వీన్‌మేరీకళాశాల సభలో రాష్ట్రపతి అభిభాషణ

మదరాసు, జూలై 15:

**పరార్థంకోసం స్వార్థాన్ని త్యాగంచేయటమే పరమార్థమనీ, ఒక వ్యక్తియొక్క నాగరికతను, సభ్యతను నుదింపు చేయటానికి యీ త్యాగశీలత ఒక్కటే పరీక్షా సాధనమనీ, రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిన్న సాయంత్రం క్వీన్‌మేరీ కళాశాల స్వర్ణోత్సవ భవనానికి శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరిస్తూ స్పష్టంచేశారు.**

కేవలం విజ్ఞానాన్ని లేక సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించేందుకు తోడ్పడటం మాత్రమే విద్యయొక్క ఆశయంకాదంటూ మానసికవికాసానికి దోహదం కలిగించేదే విద్య అన్నారు. విద్యఅనేద విద్యార్థిలో సేవాత్యాగాలను ఉద్దీపింపజేయాలనీ, మానవజాతిని అంతటినీ సోదరభావంతో సమాదరించాలనీ గూడా రాష్ట్రపతి తెలిపారు.

స్త్రీని ఆదర్శమూర్తిగా చిత్రించిపూజించినంతమాత్రంచేత స్త్రీలోకానికి జరగగల ఉపకారం ఏదీలేదని నిద్ర, తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు జరిపినప్పుడే వారికి న్యాయం జరగగలదని అన్నారు.

డా. రాధాకృష్ణన్ తమ ప్రసంగంలో ఇంకా ఈవిధంగా తెలియజేశారు. "ప్రపంచ చరిత్రలో భారతదేశం యీ రోజున కొంతభౌతిక నిర్వహిస్తున్నదంటే, మన సంపద గాని, సైనికపాటవంగాని కారణంకాదు. మన దేశం ప్రపంచానికి ప్రసాదించిన కొన్ని మహత్తర భావాలే కందుకు కారణం. ఋషితుల్యులైన మహాత్మాగాంధి, ఆచార్య వినోబాభావేలను భారతదేశం సంభావించింది. ప్రాపంచిక భోగాలను, కాంక్షలను సఫలం చేసుకోవటానికి యీ జీవితం ఉద్దేశించబడలేదన్న పరమసత్యాన్ని వారు అనుష్ఠించి చూపారు. క్షుభిత మానవలోకాన్ని ఉద్ధరించటమే తమ ధర్మంగా వారు భావించారు. ఈ 20 వ శతాబ్దంలో గ్రహణానికి ప్రయత్నం జరుగుతున్న రోజుల్లోగూడా జ్యోతిష్కులను సంప్రతించటం యింకా జరుగుతూనే ఉంది. ప్రజల మనస్సులు యిప్పటికీ బూజపట్టిన భావాలతోనే నిండిఉన్నాయి. కాని ప్రజలు ఆ పరమాత్మను విశ్వసించే పక్షంలో గ్రహప్రభావాన్ని గురించి భయపడవలసిన అగత్యం ఉండదు."

### "

# సమితుల పరిషత్‌ల సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

## చర్చకు ముఖ్యమంత్రి సమాధానము: ప్రతిపక్షమువారి నిష్క్రమణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

**హైదరాబాద్, జూలై 14: ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సమితుల, జిల్లాపరిషత్తుల సవరణ బిల్లుకు ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్ శాసనసభ వారు ఆమోదము తెలిపారు.**

బిల్లు రెండవపఠనము అయ్యాక ప్రతిపక్షమువారు ప్రభుత్వము యీ నిర్ణయమై ప్రతిపక్ష సవరణలను ఎంతమాత్రము ఆలోచించి అంగీకరించనందున సభలోవుండి ప్రయోజనము లేదని సభనుంచి నిష్క్రమించారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించేటప్పుడు వున్నారు.

బిల్లుపై జరిగిన చర్చకు సమాధానముగా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇల్లా చెప్పారు. "ఈ సవరణబిల్లు తెచ్చడము ప్రభుత్వము ఏదో ఘోరంనేరము చేసినట్లు అంటున్నారు. పంచాయతీ సమితులలో దుబారా వున్నదనీ, వూరికే తిరుగుతున్నాయనీ ఒకటి గాదు రెండుగాదు, మూడుగాదు చాలసార్లు ప్రతిపక్షాలవారు దానిని లగ్గించాలని చెప్పారు. అన్ని పక్షాలవారు అమాటలు చెబుతూ వచ్చారు.

ఏణ్ణర్థం క్రితం అప్పటి పంచాయతీ రాజ్య మంత్రి డా. చెన్నారెడ్డి 1964 జూన్ నాటికి ఎన్నికలు జరపాలని చెప్పివున్నారు మరి ఎందుకో ఎన్నికలు కావాలి అనే పార్టీలు కూడా ఆరుమాసాలో, ఏడాదో వాయిదా వెయ్యండి అన్నారు. అయితే వారికోర్కె నిరాకరించాము. బహుశ యీసారికి ఎన్నికలు జరుపుకున్నాము. పిబ్బంది ఖర్చులు, ఇతరఖర్చులు అవసరమైనంతవరకు అందువల్ల మిగిలేడబ్బు మళ్లీ ప్రజా సౌకర్యాలకే ఖర్చుపెట్టాలని అనుకున్నాము. ఏదో ఒక టో రెండురోజుల్లో అమాంతము తెచ్చినది కాదీ బిల్లు. ప్రతిపక్షమువారితో చర్చించాము. అందుకోసము ఒక ఉన్నతాధికార సంఘాన్ని వేశాము. రాష్ట్రములోవున్న 448 సమితులు 290 కి తగ్గించనుకున్నాము. అందువల్ల వచ్చే మిగులు రు 2 కోట్లు, సరిగా మిగిలే రు 60 లక్షలు పొదుపు అవుతాయనుకున్నాం. అయితే మరికొన్ని చర్చలు జరిగాక 290 నుంచి 360 కు పెంచాలనుకున్నాము. కేంద్ర మంత్రి శ్రీ డే ప్రభృతులతో, మా బసలోనే రాత్రి 12 గంటలదాకా పంచాయతీరాజ్య మంత్రి, నేను చర్చలుచేసి 320–321 దాకా అటే సంఖ్య నిర్ణయము అనుకున్నాము. ఎవరికో అనుకూలించడానికి చేయ లేదు. పంచాయతీ ఎన్నికలలో పొందిన ఫలానికి హైకోర్టు తీర్పువల్ల ఏదో చేస్తున్నామనడం సరికాదు. ఎన్నికల ఫలితాలు చెప్పనే చెప్పాయి.

హైకోర్టు యిచ్చిన తీర్పువల్ల వున్నట్లోను సవరించడాని సవరణబిల్లు తేవడం యిది తొలి ప్రయత్నంకాదు. జమీందారీ రద్దు బిల్లు అప్పుడు సవరణ తెచ్చాము. రాజ్యాంగాన్నే మార్చుకున్నాము. 1937 రుణ పరిహారబిల్లు తెచ్చుకున్నాము. ఈ బిల్లువల్ల పునర్నిర్మాణము చేయడానికి, ఎన్నికలు జరిపించడ నికి అంతర్గతముగా అధికారం వుందనుకున్నాము. స్పష్టమైన నిబంధన అవసరమని హైకోర్టువారు అన్నారు. వారి తీర్పును మన్నించి, గౌరవించడానికి యీ సవరణ బిల్లును తెచ్చాము."

"న్యాయశాఖ ఉపకార్యదర్శి వద్దన్నా యీ సవరణ తెచ్చారని శ్రీ నాగిరెడ్డి అన్నారు. ఎక్కడో విన్నదల్లా యిక్కడ ఈ శాసనసభలో చెప్పడము సబబుకాదు. ఇష్టంవచ్చింది మాట్లాడటము మంచిదికాదు. కొన్ని తాలూకాలలో బదు బ్లాకులు, మూడు బ్లాకులు వున్నాయి. ఒక పద్ధతిన యీ పునర్నిర్మాణము ఏర్పాటు చేశాము. ఇది నిరంతరముగా చేశారంటే బస్తకోను. ఆదిమ జాతులువుండే, వెనుకబడిన ప్రాంతాలకు ఆదిమ జాతులైన కొండజాతివారే అధ్యక్ష ఉపాధ్యక్షులుగా వుండాలన్నారు. ఇందువల్ల వచ్చిన ఆదా ప్రభుత్వము బొక్కసములో వుంచుకుందామనికాదు: గ్రామాలలోవుండే ఆరోగ్యము తొలగించడానికి, రస్తాల మరమ్మతు యిత్యాది సౌకర్యాలు చేయడానికి. ఇందులో పొరపాట్లులేవు. గ్రహపాట్లూలేవు. హైకోర్టు తీర్పుదృష్ట్యా బిల్లును సవరించడముతప్ప గత్యంతరములేదు. హైకోర్టు తీర్పువచ్చాక ఏ శాసనసభ అయినా యీవని చెయ్యవలసిందే."

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు యీ బిల్లుపై యివ్వాళ చర్చను ప్రారంభించి, ప్రభుత్వము తెచ్చిన సవరణ సక్రమము కాదన్నారు. శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీ ఎన్. మోహనరావు సవరణ బిల్లును ఎదిరిస్తూ మాట్లాడారు. శ్రీ సైదేని ఆక్షుణస్వామి బిల్లును ఎదిర్చారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథము రాజకీయ దృష్టితో ప్రభుత్వమువారు యీ బిల్లును తెచ్చారని ప్రతిఘటించారు. న్యాయమైన దృష్టి పెట్టుకొలేదని, యీబిల్లు అన్యాయమనీ చెప్పారు. శ్రీ ఎన్. వెంకటస్వామి బిల్లును ప్రతిఘటించారు.

శ్రీ వానిలాం గోపాలకృష్ణయ్య పంచాయతీ సమితులను కాంగ్రెసు సమితులుగా చెయ్యడానికి యీ సవరణబిల్లు తెచ్చారని, సర్వసారావు పేట సమితి స్థానాలు యీ సంఘం ఎన్నికలు, కాంగ్రెసు పార్టీ పేరుతో నోటీసు ఒక కాగితముమీద పనిచేయడము చూస్తే అది రూఢివుందని ఆ నోటీసు ప్రతి సభ్యులకు అందజేశారు. ఇతర సభ్యులందరూ తీర్పుకాదు ఆ అభిప్రాయాన్నే రూఢిపేశారు అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ తరిమెల నాగిరెడ్డి ప్రభుత్వం తెచ్చిన యీ బిల్లు సక్రమమైనదిగా ప్రతిఘటించారు.

బిల్లును ప్రాంతీయ సంఘానికి సంపాదించి

## శాసన పరిషత్ ఎన్నికలు

### రామకృష్ణయ్య, విజయ రామరాజుగార్ల ఎన్నిక

నెల్లూరు, జూలై 14: ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్‌కు సభ్యులుగా నెల్లూరు—చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గమునుండి (ఇంతవరకు సభ్యులుగఉంటున్న) శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, రాయలసీమ పట్టభద్ర ఉపాధ్యాయుల నియోజకవర్గమునుండి శ్రీ వి. విజయరామరాజు గార్లు ఎన్నికైనట్లు ప్రకటించబడినది.

రాయలసీమ తూర్పు పట్ట భద్రుల నియోజకవర్గము నుండి శ్రీ కె. సి. రంగా రెడ్డి శాసన పరిషత్ సభ్యులుగా ఎన్నికైనట్లు ప్రకటించబడినది.

### శ్రీ బి. వి. సుబ్బరాజు

కర్నూలు, జూలై 15: రాయలసీమ పశ్చిమ పట్ట భద్రుల నియోజకవర్గమునుండి ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్‌కు శ్రీ బి. వి. సుబ్బరాజు ఎన్నికైనట్లు నిన్న ప్రకటించబడింది.

ప్రతిపక్షమువారు చెప్పిన సవరణలు విగిసాయి సరి,

ఎన్నికల తగాదాలన్న వాటి న్యాయాధికారము ఏమి అవుతుందని శ్రీ పిల్లలమర్రి అడిగారు. కమిటీ సవరణ విషయములో వెనుకకు చూచి కర్తవ్యమే నిబంధన చెప్తుందా అని శ్రీ తెన్నేటి అడిగారు. చట్టప్రకారము అంతా జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఒక పంచాయతీలో వున్న గ్రామాలు గూడా రెండుగా విభజించారని శ్రీ తెన్నేటి చెప్పగా, సభాపతి బి. వి. సుబ్బారెడ్డి వాగడమ్రిలో రోడ్డు యిటు, మము ఒక జిల్లా, అటు భాగము మరొక జిల్లాలోను వున్నారని అన్నారు.

మూడవపఠనము ప్రారంభము అయ్యేముందు ప్రతిపక్షాలలోని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ తెన్నేటి విశ్వనాథ, శ్రీ నాగిరెడ్డి, శ్రీ పి. రాజగోపాల నాయుడు ప్రభృతులు ప్రతిపక్ష సభ్యులు సభను విడిచి వెళ్లిపోయారు. అనవసర మంత్రి డా. ఎం. ఎస్. అక్బర్ అలీ ఖాన్ పఠనానికి ప్రతిపాదించగా సభవారు బిల్లును ఆమోదించారు.

సభ రేపు ఉదయం 8–30 గంటలకు వాయిదా పడింది.



బ్రిటన్‌లోని భారత హైకమీషనరు శ్రీ జీవరాజ్ మెహతా నాటింగ్‌హాంకు వెళ్ళినప్పుడు, అక్కడి భారతీయ సంఘాలు వారిని సత్కరించాయి. ఆ సందర్భంలో ఆయన భారత బాలుర ఆటోగ్రాఫ్ పుస్తకాలలో సంతకాలు చేస్తున్న చిత్రం. ఈ చిత్రంలో శ్రీ మెహతా ఇక్బాల్ సింగ్ ఆటోగ్రాఫ్ పుస్తకంలో సంతకం చేస్తున్నారు. చిత్రంలో శ్రీ ఎస్. గాంధీ, శ్రీ నజర్ సింగ్ జోహాల్ కూడా ఉన్నారు.

# కామన్వెల్తు ప్రధానుల చర్చలు పరిసమాప్తి

## వర్ధమానదేశాలకు ఆర్థికసహాయం: బ్రిటిష్ ఖజానా మంత్రి హామీ

**లండన్, జూలై 14: కామన్వెల్తు ప్రధానుల సభ ఇవ్వాళ కామన్వెల్తు దేశాల మధ్య ఇతోధిక సహకారం గురించీ, ప్రపంచ ఆర్థికవ్యవహారాలగురించీ చర్చించటంతో తన అజెండాను పూర్తిచేసింది.**

**రేపు ఉదయం ఆఖరి సమావేశంలో సమస్త ప్రకటనను చర్చించుతుంది.**

రాణి ఏర్పరచిన ఆల్పాహార విందుకు వెళ్లనలసి వుండటంచేతా, రేపు ఉదయం కేవలం రాజకీయ సమస్యలే చర్చించదలచడంచేతా ఇవ్వాళ చివరి రెండు అంశాలపైనా చర్చ కొంచెం త్వరగా తెమ్మిచేయబడింది.

భారతప్రధాని ప్రతినిధి టి. టి. కృష్ణమాచారి ఈ చర్చలో పాల్గొనలేదు.

బ్రిటిష్ ఖజానామంత్రి రెజినాల్డ్ మాడ్లింగ్ వర్ధమాన దేశాలకు ఆర్థిక సహాయం విషయంలో బ్రిటన్ బాధ్యతలు పెరిగినవనీ, ఆ స్థానాన్ని అట్లా ఉండనివ్వాలనే తాము అనుకుంటున్నారనీ నేటి సమావేశంలో తెలిసినారట. అయితే ఆయాదేశాలలో పెట్టుబడులు పెరగకపోతే బయటినుంచి సహాయం సమధికంగావటం సాధ్యంకాదని ఆయన హెచ్చరించారట.

బ్రిటిష్ వ్యాపారమంత్రి ఎడ్వర్డ్ హీత్ ఇటీవల జపానులో జరిగిన ప్రపంచ వ్యాపార సమావేశమునుగురించి వివరించి, ప్రపంచం ఇక ఆ సమావేశాలకు ముందువున్నట్లు వుండలేదని అన్నారట. ప్రపంచంలోని వర్ధమాన దేశాల జనాభా మొత్తం 130 కోట్లయితే, కామన్వెల్తులోని వర్ధమానదేశాల జనాభా యే 65 కోట్లు ఉన్నదనీ, ఈ అన్నిదేశాలకూ 5 కోట్ల జనాభాగల ఈ దేశం తన మార్కెట్లలో స్వేచ్ఛా ప్రవేశాన్ని ఇస్తున్నదనీ కూడా ఆయన అన్నారట.

తర్వాత పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, ఫలానా అందుకు అని నిర్దేశించకుండా సహాయం ఇవ్వాలనీ, ఆ ఋణాలను వర్ధమానదేశాలు తమ ఉత్పత్తుల ద్వారా చెల్లించే అవకాశం వుండాలనీ 'ఏదేదో కొత్తనిషయం' అయినట్లు నిపుణంగా మాట్లాడారట.

ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రుమా వర్ధమాన దేశాలకూ, సంపన్నదేశాలకూ మధ్య ఒక నూతన సంబంధం నెలకొనాలనీ, వర్ధమాన దేశాలు పండించే పంటలకు సంపన్నదేశాలు కొత్త ప్రయోజనాలను కనుగొనాలనీ అన్నారట.

టాంగనీకా అధ్యక్షుడు నైరేరే ఉగాండా ప్రధాని ఒబోటేకూడా చర్చలో పాల్గొన్నారు. వర్ధమానదేశాల వర్తక వ్యాపారాల అభివృద్ధికి సంపన్నదేశాలు చేయవలసిన సహాయంగురించి వారు చెప్పారట.

శ్రీ టి. టి. కృష్ణమాచారి ఈ చర్చలో పాల్గొనక పోవటానికి ఈ దిగువ కారణాలు తెలియవచ్చాయి: (1) కామన్వెల్తు భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమైన రాజకీయ సమస్యలు చర్చలలో ప్రాధాన్యం వహించటం. (2) ప్రధాన వర్తకరంగాలనుంచి తాజాగా వచ్చిన సమాచారం తాము మాట్లాడటానికి తగిన విషయాన్ని సమకూర్చకపోవటం (3) తాము చెప్పవలసిందంతా ప్రపంచ వ్యాపార మహాసభలోనే పూర్తిగా చర్చించబడి వుండటం.

కామన్వెల్తు సహకారం సందర్భంలో బ్రిటిష్ ప్రధాని సూచించిన ఆరు సూత్రాలు మీగతా ప్రధానులకు అసక్తి కలిగించినట్లు తెలిసింది. వాటి దృష్ట్యా ముందు ముందు జరిగే ప్రయత్నాలు ఫలప్రదం అవుతాయని వారు ఆశిస్తున్నట్లు తెలిసింది.

అదట్లా వుండగా, దక్షిణ రొడీషియా గురించి కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ విన్న వేసిన ప్రసంగం ఆసియా ఆఫ్రికాదేశాల నాయకులకు చాలా తృప్తి కలిగించింది.

జాతి సమానత్వంపై కామన్వెల్తు దేశాల కన్నిటికీ ప్రాతిపదిక సిద్ధాంతంగా ఉండదగిన ప్రకటన ముసాయిదా నొకదానిని శ్రీ పియర్సన్ తయారు చేశారు. ప్రధానులసభ చేసే సమష్టి ప్రకటనతోపాటు దీనినికూడా వేరే 'కామన్వెల్తు ప్రకటనగా' వెల్వరించాలని ఆసియా ఆఫ్రికాదేశాల పెద్దలు భావిస్తున్నట్లు కనిపిస్తోంది.

'మన విభిన్న దేశాలలోని వివిధజాతుల, సంస్కృతుల వారంతా స్వేచ్ఛ, సమానత్వం గల పౌరులుగాఉండి, వర్ధిల్లటానికి వీలుగా ప్రజాస్వామిక సిద్ధాంతాలను ఆచరణలో పెట్టటంలో కామన్వెల్తు మార్గదర్శకంగా వుండాలి' అని శ్రీ పియర్సన్ ప్రకటనలో ఒక వాక్యం వుంది.

దక్షిణ రొడీషియా భవిష్యత్తును చర్చించేందుకు లక్కడి యూరోపియన్లనూ, ఆఫ్రికన్లనూ సమావేశపరచేందుకు బ్రిటనూ, కామన్వెల్తు దేశాలూ చేయగలిగినదంతా చేయాలని నైజీరియా ప్రధాని సర్ అబూబకర్ తఫావా బలేవా నేడొక సూచన చేశారు.

# నెలాఖరుకు పాక్-భారత హోంమంత్రుల సభ

## రావల్పిండిలో జరిగే సూచన: అల్పసంఖ్యాకుల రక్షణగురించి పరస్పరం లేఖలు

న్యూఢిల్లీ, జులై 14: భారత-పాకిస్తాన్ దేశీయాంగ మంత్రుల సమావేశం రావల్పిండిలో బహుశ ఈ నెలాఖరుకే జరుగవచ్చునని తెలిసింది. దేశీయాంగ మంత్రి శ్రీ నందా ప్రధానమంత్రి శ్రీ శాస్త్రిని నేడు కలుసుకున్నారు. రోజూ కలసి ముఖ్యసమస్యలను చర్చించుతూనే వున్నారు. నేడు ఈ సమావేశంగురించి చర్చించారని తెలిసింది.

ఇది ఇలా వుండగా శ్రీ నందా, పాకిస్తాన్ దేశీయాంగమంత్రి శ్రీ హబీబుల్లాఖాన్ ఉభయదేశాలలోని అల్పసంఖ్యాకులను కాపాడడానికి తమ కృతనిశ్చయతలను వెల్లడిస్తూ పరస్పరం లేఖలు వ్రాసుకున్నారు. లండన్ ప్రకటన వెలువడిన వీడవ వ్రాసిన లేఖలో శ్రీ నందా భారత్‌లో పౌరులందరికీ రాజ్యాంగ బద్ధమైన హామీలు, సమాన హక్కులు కల్పించబడినవని, వీటిని ఇంకా కట్టుదిట్టం చేయాలనే భారత ప్రభుత్వం ఆశిస్తోందని తెలిపారు. ఇంకా ఇలా పేర్కొన్నారు.

భారత్‌లో సుమారు 5 కోట్లమంది ముస్లిములున్నారు. వీరికి జనాభాలో మిగిలినవారితో పాటు సమాన పౌరసత్వహక్కు లున్నాయి. అస్సాంనుంచి కొందరిని పంపివేశామంటే అందుకు కారణం వారు విదేశీయులవడం పైగా అక్రమ ప్రవేశం గావించడం. నిజమయినభారత పౌరునికి అవసరమయిన చికాకు, బాధ,కలిగించకుండా తగు రక్షణలు న్యాయరీత్యా కల్పించబడినవి. ఒకవేళ ఈ సద్భావనను ఇంకా మెరుగుపరచాలన్న ప్రతిపాదనలుంటే భారత్ పరిశీలించగలదు."

"జంషెడ్పూరు, రూర్కెలా, కల్లోలాల అనంతరం ఇప్పుడు దేశమంతటా ప్రశాంతత, మతసామ్యత, ఏర్పడ్డాయి. అల్పసంఖ్యాకులకు భద్రత కలిగించడానికి ఇంకా గట్టి చర్యలను తీసుకోవడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా వున్నది."

అల్పసంఖ్యాకులు నివసించే ప్రాంతాలలో శ్రీ నందా పర్యటించాలని శ్రీ హబీబుల్లాఖాన్ వ్రాసిన లేఖకు సమాధానంగా శ్రీ నందా ఈ ఉత్తరం వ్రాశారు. భద్రత ఆట్టే లేదని నందే హంగా వుంటే ఆ ప్రాంతాలలో తాము పర్యటించ సిద్ధమేనని శ్రీ నందా హామీ నిచ్చారు.

## 64-65 లో హిందీలో వెయ్యి స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, జూలై 12: భారత ప్రభుత్వం 1964–65 లో హిందీలో మెట్రిక్యులేషను తదనంతర కోర్సులు చదివేవారికి 1000 స్కాలర్‌షిప్పుల నిస్తుంది.

మాతృభాష హిందీ కానివారు, హిందీ మాట్లాడని ప్రాంతానికి లేక రాష్ట్రానికి చెందినవారు, ఈ ఏడాది (1964) హిందీ ఒక పాఠ్యాంశంగా బడిని విడిచిపెట్టే ఆఖరు పరీక్షలో కాని, అంతకన్న పెద్దదైన మరే ఇతర చివరి పరీక్షలో కాని ఉత్తీర్ణులై గుర్తింపబడిన విద్యాసంస్థల్లో గుర్తింపబడిన కోర్సులను చదివే విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్పులకు అర్హులు.

రాష్ట్రప్రభుత్వాలు కాని కేంద్ర పాలిత ప్రాంతాలు కాని అధ్వర్యం వహించే విద్యార్థులు 1964 ముందునాటి పరీక్షలో ఉత్తీర్ణులైనప్పటికీ ఈ స్కాలర్‌షిప్పులకు అర్హులే.

## తెలంగాణా ఇనాముల రద్దు బిల్లులు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14: 1964 తెలంగాణ ప్రాంతపు ఇనాముల రద్దు బిల్లులను ఆంధ్రప్రదేశ్ శాసనసభ జాయింట్ సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపించింది. ఈ జాయింట్ సెలెక్టుకమిటీ అధ్యక్షుడు రెవిన్యూమంత్రి.

కౌలుదారీ (టెనెన్సీ) బిల్లును ప్రాంతీయ సంఘం పరిశీలనకు శాసనసభ పంపించింది. 1964 ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ (సిటికాల్వల నిర్మాణము, (పరిరక్షణ) బిల్లును కూడా శాసనసభ సెలెక్టుకమిటీ పరిశీలనకు పంపించింది. ఈ సెలెక్టుకమిటీ అధ్యక్షుడు రెవిన్యూమంత్రి.

## ఎస్. కె. పాటిల్ అమెరికా యాత్ర

న్యూఢిల్లీ, జులై 14: రైల్వేమంత్రి శ్రీ ఎస్. కే. పాటిల్ జులై 23 వ అమెరికాకు బయలుదేరుతున్నారు. ఆయన అక్కడ రెండువారాలపాటు పర్యటిస్తారు.

అక్కడవుండగా ఆయన అమెరికా అధికారులతో రైల్వేఅభివృద్ధికి సంబంధించిన సాధ్యాసాధ్యతలను గురించి, శీఘ్రము, గోధుమల సరఫరా సమస్యగురించి చర్చించగలరని తెలుస్తున్నది.

నేడు శ్రీ పాటిల్ ప్రధానమంత్రి శ్రీ శాస్త్రిని చూచారు.

## భద్రాద్రి గుడి ఉద్ధరణ సంఘం రద్దుకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 14: భద్రాచలం దేవాలయ ఉద్ధరణసంఘంవారు చుట్టూరం అని కాలాలనుమించి నత్తిలంగాని గుడిని పడగొట్టడమేగాక, నాలుగేండ్లుగా ఉద్ధరణసంఘ లెక్కలను నిబంధన ననుసరించి ప్రకటించనంటి వల్ల ఆ సంఘాన్ని రద్దుచేసి కలెక్టరు అధ్యర్యాన ఒక ఇంజనీరుచేత పడగొట్టిన దేవాలయాన్ని రాముడాను కట్టించిన ప్రమాణాలపైనే కొనసాగించాలని ముఖ్యమంత్రికి ఒక రాయబారవర్గంవారు విజ్ఞప్తిని సమర్పించారు.

నిబంధనలనుసరించి ఏటా ఉద్ధరణ సంఘం లెక్కలను ప్రకటిస్తామని చెప్పారు గాని ఇంతవరకు ఒక్కసారి లెక్కలు ప్రకటించలేదని, తమకు ప్రభుత్వం యిచ్చిన అధికారాలనుమించి వ్యవహరించారని, అట్టి సంఘాన్ని రద్దు చేయాలని విన్నవించారు. ఈ విజ్ఞప్తిపై ప్రముఖ పండితులు కొందరు సంతకాలు చేశారు.

ఇదిగా ప్రభుత్వానికి వర్షాకాలం వచ్చేముందు విగ్రహాలు ఏమి అపుతాయోనేదృష్టి అయినా లేకుండా గుడిని పడగొట్టించిన సంఘాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వమే దానిస్థానే వేరే ఏర్పాటు చేయాలని కొందరు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలనుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తులు యిచ్చారు.


### మరణవార్త

సత్యవోలు రామచంద్రరావుగారు, జి. ఎస్. టి. ఇన్‌కమ్ టాక్స్ అండ్ జోన్స్ ఇండియా లిమిటెడ్, మద్రాసు, లో సీనియర్ అకౌంటెంటుగా పనిచేయుచు, గత శుక్రవారం, 10-7-64 తేదీన బజారులోనుండు, తమ భార్యను, ఇద్దరు పసిబాలురను, బంధు మిత్రులను దుఃఖ సాగరమున ముంచి దివంగతులైనారని తెలియజేయుచు విచారిస్తున్నాము.

4, మునిదుపిళ్ళ వీధి.
కోదండేశ్వరన్ సేలు, మద్రాస్-2 } సత్యవోలు భాస్కరరావు

### ది సివిల్ ఇంజినీరింగ్ కాలేజి

స్థాపితం: 1955

మచిలీపట్టణము (రిజిస్టర్డు)

AMIE పరీక్షలకు దేశమున తంతయు

పేర్పడనిన శిక్షణా కేంద్రము

A M I E, మ్యాథెంటిక్స్, సెక్షను ఎ, బి., సివిల్ మెకానికల్ కోర్సులకు పగటి కాలేజీ. గవర్నమెంటువే బి.యి. డిగ్రీకి సమంగా గుర్తింపబడినది.

H. S. C., లేక VII Form ప్యాసయినవారికి, మరియు P. U. C., B. Sc., ప్యాసు అయినవారికి, చదివినవారికి ప్రత్యేక కోర్సులు గలవు. బహు ప్రావీణ్యము గల అధ్యాపక బృందము — ప్యాసులు అత్యధిక శాతము; పాసు లు వారి గదుతరగతులు ప్రారంభమగుచున్నవి. ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములకు ప్రిన్సిపాలుకు రు. 1-25 లు పంపవలెను.

N. T. జ్ఞానప్రకాశం, M E., AMIE.






## గండుల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ ఆషాఢ శుద్ధ అష్టమి 1964 సం॥ జూలై 16 గురువారం గు॥ అష్టమి (పూర్తి) చిత్రా తె. 5-5; వర్జం ప. 11-56 ల 1-39 వ. శు॥ అష్టమి జూలై 17 శు॥ శనివారం శు॥ అష్టమి ఉ 5-56; స్వాతి (పూర్తి) వర్జం ప. 11-15 ల 1-0 కు.

# ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునొగు దా
నొరులకు నవి సేయకునిరి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ ఆషాఢ శుద్ధ అష్టమి
గురువారం

## ఎన్.జి.ఓ.ల సమస్య

నాన్ గెజెటెడ్ ఉద్యోగులవేతనాలవిషయాన్ని నాలుగవ ఆర్థిక సంఘం పరిశీలనలో చేర్చవలసిందిగా ఆంధ్రమహా ఆయాలు రాష్ట్రాలు పంపిన అభ్యర్థనను కేంద్రం తిరస్కరించింది; ఇక మన రాష్ట్రానికి సంబంధించినంత మటుకు నాన్ గెజెటెడ్ ఉద్యోగుల వేతనపు స్కేళ్లను తిరిగి సవరించేందుకు ఉన్న అధికార సంఘాన్ని వేయాలన్న ఉద్యోగుల కోర్కెను ముఖ్యమంత్రి త్రోసిపుచ్చారు. అటు కేంద్ర ప్రభుత్వంగాని ఇటు రాష్ట్ర ప్రభుత్వంగాని తమ సంగతి పట్టించుకోవడం లేదని, ఎన్. జి. వోలు మరింతగా వ్యథ చెందడం సహజం. ఈ పరిస్థితిలో ఆగస్టు నివరనుండి జీతభత్యాల పెంపుకోసం మళ్లా ఉద్యమం ప్రారంభించాలని వారు సంకల్పించారంటే ఆశ్చర్యంలేదు.

కడచిన పదారేండ్లలోనూ రాష్ట్రప్రభుత్వం ఎన్. జి. వోల జీతాల విషయంలో కొంత సహాయం చేసినమాట నిజమే. 1958 లో ఎన్. జి. వోల వేతనపు స్కేళ్లను మొదటిసారిగా సవరించింది; ఆ పిమ్మట 1961 లో కరవుభత్యాన్ని జీతంలో కలిపివేస్తూ ప్రాథమిక జీతాన్ని పెంపుచేసింది. 58, 61 లలో జరిగిన ఈ రెండు సవరణలవల్లా, స్థానిక సంస్థల సిబ్బందికి, ఉపాధ్యాయులకు కూడా యీ సౌకర్యాన్ని విస్తరింప చేయడంవల్ల, అదనంగా 8 కోట్లవరకూ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు భరించాల్సి వచ్చింది. ఇంత చేసినా ఉద్యోగులకు ఆశించినంతి ఊపశమనం కలుగక పోవడంచేత, మళ్లీ ఈ ఏప్రిల్ నుంచీ 150 రూపాయల జీతంలోపు వారికి రు 5 చొప్పున, 151-300 లోపువారికి రు 6 ల చొప్పున కరవుభత్యం పెంచడం, అందువల్ల అదనంగా 1.84 కోట్ల రూపాయల ఖర్చు తగిలి మిగులు బడ్జెట్టుల్లా తరుగు బడ్జెట్ గా మారడం గుర్తుండే ఉంటుంది. ఇన్ని సార్లు జీతభత్యాలలో మార్పులు జరిగినా సంతృప్తిపడక ఇంకా అలజడి సాగిస్తున్నారంటే ఎన్. జి. వోలను తప్పిపట్టి లాభంలేదు నిత్య జీవితావసర వస్తువుల ధరలు, ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు ఆనాటి కానాడు ఆకాశాన్ని అంటుతుండంచేత, కాస్తాకూస్తా ప్రభుత్వం పెంచినది అధికధరలతో హరించుకుపోవడం, ఎన్. జి. వోల పరిస్థితి మరింత అధ్వాన్నమవడం జరుగుతోంది; కనుకనే మళ్లీ వేతనాలు సవరిస్తూ కరవు [illegible] ఈ లోగా [illegible] పెంచాలని కోరుతున్నారు. ఇటీవల కేంద్ర ఉద్యోగులు కరవుభత్యం పెంచ వలసిందిగా ఈ కోర్కెకు ఊతం ఇచ్చింది.

రాష్ట్రప్రభుత్వం తన ఉద్యోగులు జీతాలరూపంద 135 కోట్ల బడ్జెటులో దాదాపు మూడోవంతు ఖర్చు చేస్తోంది. ఇంకా జీతాలు పెంచాలంటే, అభివృద్ధి కార్యక్రమాలకు అంతరాయం లేకుండా ప్రభుత్వం అదనపు చేయలేదు. దాదాపు అన్ని రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉంది. కాబట్టే అనేక రాష్ట్రాలు ఎన్. జి. వోల జీతాలసమస్యను 4వఆర్థిక సంఘం పరిశీలనలో చేర్చాలని కేంద్రాన్ని అర్థించాయి. ఎందువల్ల కేంద్ర ఆర్థికమంత్రి ఈఅభ్యర్థనను తిరస్కరించారో తెలియదు. ఇక్కడి కేంద్రప్రభుత్వం ఒక్క విషయాన్ని గమనించాలి. కేంద్ర ఉద్యోగులు, రాష్ట్ర ఉద్యోగులు ఒకే హోదాలో ఉండి ఒకే తరహా పనులు నిర్వహిస్తున్న వారైనప్పటికీ, వారి జీతభత్యాలలో పెద్ద తేడా ఉంటోంది. ఇది అన్యాయమని, ఈ తేడా తొలగించాలని చాలా కాలంగా రాష్ట్రాలలో ఎన్. జి. వో. లు తమ ప్రభుత్వాలను ఒత్తిడి పెడుతున్నారు. తమ ఉద్యోగుల న్యాయమైన ఈ కోర్కెను కాదనడం, వారి ఒత్తిడికి తట్టుకోగలగడం ఇక రాష్ట్ర ప్రభుత్వాలకు సాధ్యం కాదు. అందుచేతనే మద్రాసు మొదలైన రాష్ట్రాలు ఈవరకే ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తెచ్చాయి. రాష్ట్రాలలో ఉన్నా, కేంద్రంలో ఉన్నా ఉద్యోగులందరూ సమానమేనన్న దృష్టితో వారివారి జీతాలలోగల తేడాలను తొలగించే భారాన్ని కేంద్రం తనపై వేసుకుంటే, రాష్ట్ర ఉద్యోగుల జీతభత్యాలు పెరిగి ఎన్. జి. వో. ల సమస్య చాలామటుకు తీరిపోయే వీలుంటుంది. ఎంత కాలంలో, ఏవిధంగాదీన్ని సాధించాలో నిర్ణయించే బాధ్యత ఆర్థిక సంఘానికి వదలడమే ఉత్తమం.

ఈ లోపుం రాష్ట్ర ప్రభుత్వంకూడా ఎన్. జి. వోలకు ఏదో కొంతసహాయం చేయకతప్పదు. మరో వేతన సంఘాన్ని నియమించడం సాధ్యంగాకపోతే, కరవుభత్యం లోనైనా కనీసం కొంత పెంచాలి. కరవుభత్యాన్ని అప్పుడప్పుడూ పెంచడంవల్ల ప్రయోజనం లేదని నిత్యావసర వస్తువుల ధరలు అదుపుచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. నిజమే ధరల తగ్గింపుకు ఇంతకాలంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమాత్రం ఫలించాయి, ఎంత మటుకు ధరలు తగ్గాయన్నదే ప్రశ్న. ధరలను అదుపుచేయగలిగినా, లేదా సబ్సిడీధరలకుడ్యోగులకు నిత్యావసరవస్తువులు సప్లయిచేయగలిగినా మేలే. అదికూడా చేయలేకపోతున్నారు గదా. ఏమైనా ఎన్. జి. వోల సాధక బాధకాలను నాను భూతితో అర్థంచేసుకుని వాటి నివారణకు మరోప్రయత్నం చేయాలి.

## మద్రాసు మంత్రులకు సుబ్రహ్మణ్యం సూచనలు

మద్రాసు, జూలై 14:—

తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాన్ని శీఘ్రంగా సాధించే కార్యక్రమంలో భాగంగా సభ సంసదను అభివృద్ధిపరచవలసిందిగాను, చేపల ఉత్పత్తిని పెంచవలసిందిగాను, తంజావూరు జిల్లాలో స్వల్పకాలపు పంటలు ప్రత్యేకించవలసిందిగాను శ్రీ సుబ్రహ్మణ్యం మద్రాసు మంత్రులకు సూచించారు.

చేపల ఉత్పత్తిని పెంచడానికి ఫిషింగ్ హార్బర్, శీతల నిల్వకేంద్రము, రవాణా సౌకర్యాలు కల్పించబడుతవని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

భద్రుని తపోఫలంగా భద్రాద్రిలో ఏకశిలపై వెలసిన సీతారాములక్ష్మణ మూర్తులకు ఈనాడు అచ్చాదన ఒక జాజిచెక్కల పెట్టెమాత్రమే; నాలుగు దిక్కులా దర్బారేకులు అమర్చి; వాటిమీద పెనుపు తడక ఒకటి వేసి మైనపుముద్దతో ఆ దివ్యమూర్తులను కప్పివుంచారు.

# భద్రాద్రి గర్భాలయం

## --పునరుద్ధరణక్రమపు పరిశీలన

శ్రీ భద్రాచలధామునికి దివ్య దేవాలయ పునరుద్ధరణమనగానే వాది వివాదములు ఇప్పటికీ మీదు సంపత్సరములుగ పత్రికలద్వారా యెగ్రేరికిని తెలియుచునే యున్నవి. ఈ మూడు సంవత్సరముల కాలములో వేరాది యాత్రికులును ప్రత్యేక విమర్శకులును అచ్చటికి వెళ్లి ప్రత్యక్షముగ శ్రీరామచంద్రుని ఈ భద్రసందిరాన్ని చూచియున్నారు. మందిరము భద్రముగ నున్నదియు, మూర్తు లంతకంటె భద్రముగ నున్నారనియు గ్రహించినారు. (గహించడమే కాకుండ పలువురిలో ప్రచారమును కూడ చేసియున్నారు. ఇది ఇట్లుండ 31—6—64 రాత్రి తెల్లవారుజామునగా పునరుద్ధరణ సంఘమువారు శ్రీరాముని గర్భగృహమును పగులగొట్ట నారంభించి రెండు మూడు దినములలో తమ నిర్ణయ ప్రకారము గర్భాలయాన్ని పడగొట్టడంలో కృతకృత్యులైనారు. గర్భగుడీశిఖరమునమీది సుదర్శనచక్రము మాత్రము వో రెండు దినములు చాల ప్రభువడిన మీదట గాని కదలించ రాక మారాము చేసింది. ఈ విధ్వంసంలో మూలస్థానములు వేంచేసియున్న గండశిల

శ్రీ

అనుముల రామనాథశాస్త్రి

సైతము పగులు బారినట్లు కూడా ప్రత్యక్షముగ చూచి వచ్చినట్టి వారు పుష్టిముగ జెప్పుచున్నారు.

ఈ సంబర్భంలో మాన్యశ్రీ తెన్నేటి విశ్వనాథం (ఎం. ఎల్. ఏ) గారు కొందరు అగమ శాస్త్రజ్ఞుల గూడుకొని శాస్త్రవిధిని వివారించిన పిమ్మట స్వయముగ తమ మిత్రులలో కనీ అచ్చటికి వెళ్లి శ్రీ భద్రాద్రి ధాముని మందిర విద్యమాన రహస్య చరిత్ర మొదలైన వివరాలను చూచి ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలుసుకుని— వచ్చిన పిమ్మట— మాన్యశ్రీ ముఖ్య మంత్రివారి పేర నొక విజ్ఞప్తి పత్రము పంపియున్నారు. అదే పత్రిక ముఖ్యపత్రికలవారినిన్ని పంపించడం అవిరామం పూర్తిగనో కొంతగనో పత్రికలలో ప్రకటింపబడడం పత్రికా పాటకులందరికిని విదితమే.

ఇప్పుడు 1—7—64 న పునరుద్ధరణ సంఘం ఉపాధ్యక్షులవారు శ్రీ విశ్వనాథం గారిని గూర్చిన అక్షేపణలలో కూడిన ఒక సమాధానం ప్రచురింపబడినది. ఎట్టి ధార్మిక విషయములలో నిందాస్తుతులతో నిమిత్తం లేకుండ తత్త్వ జిజ్ఞాసయే అవసరమైనదియున్నది.

ఉపాధ్యక్షులవారు తమ సమాధానంలో "దివ్యం విమానం" అను శ్లోకమునకు ప్రకరణము పరుసరించి అర్థము చెప్పవలసియుండగా అట్లు చెప్పక పై వాక్యమునకు "దేవతలు నిర్మించిన ఆలయాలు" అనే కాని "దేవుని విమానాలు కాదు", అని వ్రాసిరి. ఈ జోస్యోద్ధార ప్రకరణములో, 1 దివ్య 2 అర్ష 3 మానుష అను భేదములతో దేవాలయము మూడు తరగతులని వీరు వారించిన "మానుషం సదిదం చార్వాక చైతన్యకం నాశ మృణ్మయం" అను శ్లోకముందరు ఘటుకులతోడను మట్టితోడను నిర్మింపబడిన దేవాలయములకు అర్హమనియు, మానుష మనియు పేర్కు క్రమముగ ప్రతిపాదించబడినవి. పారిశేష్యాత్తు శిలలతో శిల్పకళా నిపుణతతో నిర్మించిన దేవాలయములకు దివ్య అను పేరు స్ఫుటముగ బోధపడు చున్నది. భద్రాచల దేవాలయము ఇటుకలతోడను ఎట్టితోడను నిర్మింప బడియుండలేదు. భద్రము. పెద్దపెద్ద రాళ్లతో గట్టిగ నిర్మింప బడి యున్నట్టిది. కావున భద్రాద్రి రామాలయము "దివ్య విమాన" మనియే చెప్పవలయునుగాని మానుష శేష అర్హ అనుట కెంత మాత్రము వీలులేదు.

రెండవది: "అల్పియాంసి విమానాని" అను శ్లోకము మదవారించి సంపన్నులు భక్తి శ్రద్ధలు గలవారెవ్వరైనా స్వల్ప పరిమాణం గల ఆలయాన్ని పునర్నిర్మాణంలో పెద్దగా చేయవచ్చు, అందువల్ల దోషం లేదు. అని వ్రాసిరి.

ఈ శ్లోకము సరస్వేర సంహితలో క్రియాకాండలో 511 శ్లోకము. కాశీఖండం ఉపదారించిన పాద్మసంహితలోనిది కాదు. ఈ శ్లోక ప్రయుక్త విషయము ఇట్లున్నది. జీర్ణోద్ధార విషయంలో ప్రారంభించి

"మంత్ర సిద్ధ్యర్థ మిత్యేవ మన్యోన్య
ర్మయుజ్జ్ఞ ప్రతిష్ఠా. 498 శ్లోకం.
ప్రతిష్ఠితానాం గేహానాం చిరకాల
వశేషతః
పతన స్ఫుట భేదాన నాశకం భగవ
ద్గృహే. శ్లో 499.
నిర్వాహకానాం భక్తానాం శాస్త్ర
జ్ఞానా మపజ్ఞయా
బహ్వోంతరే క్షేత్రం రక్షణార్థం శిలాదిభిః.
500
నిపుణైశ్శిల్పిభిః కార్యో భిత్తి బంధస్సు
మంతతః. 501.

మంత్రసిద్ధులగు మునులే గాని మనము జరిపేగాని నిర్మింపబడిన దేవాలయములు చిరకాలమునకు జీర్ణించి పడిపోయినను పగిలిపోయినను అట్టి సమయములో కూడిన భగవంతుని ఆలయముల విషయంపై అన్ని ర్వాహకులు— భక్తులు, శాస్త్రజ్ఞులు, పగు వారియొక్క అనుజ్ఞ పొంది ఆలయముల రక్షణార్థము నిపుణులైన శిల్పులతో రాళ్లతో "భిత్తి బంధ" గోడను బిగించడము సమగ్ర మగ జరిపింప వలయును. అని చెప్పి ఆ పిమ్మట స్తంభ, గోపుర, మంటప, ప్రాకార, ఆయన, పీఠ, అలంకారాది మంటపోద్ధార క్రమములు చెప్పుచు అంగభూషణములగు వీనిని గర్భాలయమునకు వలెగా నిర్మించుట విషయం చెప్పి ఆ పిమ్మట ద్రవిడ స్థానికి పరివారదేవతలయొక్క ఆలయములనుగూర్చిన ప్రసంగములో

"అల్పియాంసి విమానాని విధాతా
శ్చక్రుయా భవ
మహాంతి కారయే త్పశ్చా న్నదోష
ఉన జాయతే. 511 శ్లో.

అచట ఉపాధ్యక్షులవారు బాగా అన్వాలోచనయునే చెలిబుచ్చిరి. ప్రకృతార్థము పరివారదేవతల కొరకై గర్భాలయము కంటె చిన్నదిగ నిర్మింపబడియున్న దాని విషయమని స్పష్టము.

మూడవది. "వాస్తవంలో గర్భాలయానికి సంబంధించిన చెలువలి కొలతలు యెంతవి మాత్రం పూర్వబడలేదు. ఆగమ శాస్త్రప్రకారం అదే ముఖ్యమైనది. అదే గోడల వెడల్పు తగ్గించినందువల్ల గర్భాలయం లోపలి భాగం కొద్దిగా పెరుగుతుంది." అని వ్రాసిరి. ఇది వాస్తుకు సంబంధించిన విషయము.

ఆలయము లోపలిభాగమునకే ఆయము అనే యేర్పాటు. ఆగమ వాస్తు శాస్త్రములిట్లు చెప్పుచున్నవి. కపింజల సంహిత—10 అధ్యాయం.

"గర్భభాగం త్రిభాగైకం అథవా
ద్వార విస్తరం,
చతుర్భాగం త్రిభాగం వా పంచభాగం
మథాపివ. 74 శ్లోకం.
ద్వార విస్తార మానస్య దుస్త్రిగుణం
ద్విగుణం భవేత్. 75 శ్లోకం

గర్భగృహములోని వెడల్పును మూడు భాగములు చేసి అందొక్క భాగమే ద్వారము వెడల్పునియు దానికి రెట్టింపుద్వారము యెత్తునియును. సర్వత్రి దేవాలయములలో ఈ పద్ధతినే మాచుచున్నాము. ఇట్టిచో లోపల వెడల్పు యెక్కువ చేయడం యెంత మాత్రము సమంజసము కాదు.

రమారమి నాలుగు శతాబ్దములుగా ఇది వరకున్న రాతి గోడలు వెడల్పుగ నుండివే దృఢముగ లేవని చెప్పునున్న వీరికి ఆస్థానంలో వెడల్పులేని సన్నపాటి రాతి గోడ యెంతకాలము దృఢముగ నుండగలదో దురూహ్యము.

నాల్గవది దేవాలయము అడుగు భాగము విషయంలోః— "పాత ఆలయం ఇసుక పునాదుల మీద నిర్మించబడింది. ఇటీవల పడగొట్టినపుడు ఈ విషయం బయల్పడింది." అని వ్రాసిరి. పునాదుల విషయంలో కపింజల సంహిత 10 అధ్యాయారంభంలో "అద్యేశం వాలుకే నైవ పూరయిత్వా యథా క్రమం" 24 శ్లోకం. దేవమందిర నిర్మాణ స్థలములో గుణవర్తం చేసి తవ్వి గట్టి చోట ఇసుకలో మాత్రమే పూరించి అని యుండుటవలు వీరు గమనించలేదను కుంటాను. మీదుమిమ్మిక్కిలి శ్రీ విశ్వనాథం గారిని పాంచరాత్రాగమం క్షుణ్ణంగా చదివిన వారిని పంప్రదించమని చెప్పుట కంటె— ఉపాధ్యక్షులవారు తమే ఈ క్షేత్రానికి ఈ ప్రాంతాలకు అందుబాటులో ఆగమాలలో నుండియున్నట్టి 1 పాద్మసంహిత 2 కపింజల సంహిత 3 పురుషోత్తమసంహిత యున్న భద్రాచల సంప్రదాయ గ్రంథములను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవడం మంచిదని పనిని చేయుచున్నాను.

ఇది భగవదీయ విషయము. ఈ విషయంలో పార్టీ భావాలకు గానీ రాజకీయాలకు గానీ దిమిన్నీ పాత్రత లేదు. కేవలం ఆస్తికులగువారి కిన్ని తత్రాపి భగవద్భక్తి పరాయణులగు వారికిన్నీ అత్యంతావసరమైన విషయమిది యున్నది.

ఉపాధ్యక్షులవారి వాక్యమునే గర్భాలయము లోపలి భాగమున పూర్తయిన ఉన్నట్టి ఏడడుగుల చతురస్ర పరిమాణము కంటె ఎక్కువ ప్రమాణములో అవగా ఎనిమిది అడుగుల వెడంగుగల పరిమాణంలో పునర్నిర్మాణం జరిగితే— తప్పక ఘోరారిష్టములు రాష్ట్రానికిన్ని, రాష్ట్రపాలకులకున్ను— తప్పనిసరి మూడు మూపుతో ప్రభుత్వమువారిని ఈ విషయమై పాంచరాత్రాగమ విజ్ఞులు భద్రాచల సంప్రదాయాభిజ్ఞులు గల మహనీయులతోను అవసరమగుచో శ్రీ రంగనాథ క్షేత్రములనుండియు, పాంచరాత్రామాళజ్ఞులకు పిలిపించి చర్చించి భవిష్యద్ధార్మిక్యక్రమము నిర్ణయించగలదుంకు అభ్యర్థించుచున్నాను.

## గ్రామాధికారులప్రాంతీయ సంఘాలతో సమాఖ్య

### ఆంధ్రరాష్ట్ర సంఘం తీర్మానం; ఉన్నితన్ సిఫార్సులపై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 14: ఆంధ్ర రాష్ట్ర గ్రామాధికారుల సంఘం నిన్న ఇక్కడ శ్రీ వీరభద్రరావు అధ్యక్షతన సమావేశమై తెలంగాణా వతన్ దార్ల సంఘంతోపాటు మూడు ప్రాంతీయ సంఘాలనూ ఒక సమాఖ్యగా ఏర్పాటు చేయటానికి తీర్మానించింది.

ఇట్టి తీర్మానాలను ఈ మూడు ప్రాంతీయ సంఘాల కార్యవర్గాలు ఆమోదించవలసి ఉన్నది.

తూర్పు, పశ్చిమహైదరాబాదు, తెలంగాణా వతన్ దార్ల సంఘం కార్యవర్గాలు రెండూ నిన్న ఇక్కడ శ్రీ పి. లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన సంఘం కేంద్ర కార్యాలయంలో సమావేశమైనాయి. గ్రామాధికారుల సమస్యలపై ఉన్నితన్ సంఘం చేసిన సిఫార్సులను గూర్చి కేంద్ర కార్యవర్గం చేసుకున్న తీర్మానాలిని వారు పూర్తిమద్దతునిచ్చారు.

హైదరాబాదు ప్రాంతంలో ఈ సంఘాల ఏర్పాటుకు శ్రీయుతులు పి. అనంత రెడ్డి, పి. గోపాలరావు, అబ్దుల్‌రహీం, కె. నరసింగరావు, షేక్‌మహమ్మద్, వెంకట్రావులను ఎన్నుకున్నారు. హైదరాబాదు జిల్లాలోని చెర్లగూడెం కు శ్రీయుతులు కేశవరావు, వెంకట్రావు, రెడ్డి, కె. కిషన్‌రావు, కొండలరావు ఏర్పాటు చేయబడినారు.

కార్యవర్గాలు రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తులనూ కొన్ని తీర్మానాలను చేశాయి.

సర్కారు జిల్లాల్లోని గ్రామాధికారులు కోర్టుద్వారా వర్తమ తీసుకోవచ్చునని, కొన్ని షరతులపై తమ పదవులకు రాజీనామా లిచ్చవచ్చునని ఆంధ్రరాష్ట్ర గ్రామాధికారుల సంఘాధ్యక్షుడు శ్రీ వీరభద్రరావు నేడిక్కడ వెల్లడించారు.

ఉన్నితన్ సంఘం నివేదికపై ఆయనసంఘం జరపవలసిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిక, రెవిన్యూమంత్రి శ్రీ కె. రామచంద్రారెడ్డికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

నిజాస్త్రిప్రత్రం ఉన్నితన్ సంఘం సిఫార్సులను అమలుచేస్తే గ్రామాధికారులలో అసేక నుంచికి ఉద్యోగాలు పోతాయని పేర్కొంది. ఆ సిఫార్సులపట్ల తన వ్యతిరేకతను ప్రకటించింది.

### సవరణ

'ఎన్. జి. వో. జీతాల సమస్య' అన్నశీర్షిక క్రింద 15 వ తేదీ ఆంధ్రపత్రిక మొదటి పేజీలో ప్రచురితమైన వార్తలో ఎన్ జి. వోల జీతాల విషయాన్ని వాయిదా ప్రణాళికలో చేర్చడానికి కేంద్రం తిరస్కరించినట్లు పొరపాటున పడింది. వాయిదా ప్రణాళికదని వాయిదా ఆర్థిక సంఘ పరిశీలనలో చేర్చడానికి కేంద్రం తిరస్కరించిందని పాఠకులు గమనింపప్రార్థన. —సం॥

## జూన్‌లో సమోదు చేయబడిన కంపెనీలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 14: 1964 జూన్‌నెలలో ఆంధ్రప్రదేశ్‌లో రెండు పెద్ద పబ్లిక్‌కంపెనీలు—'ఆంధ్రప్రదేశ్ పీటర్‌మిల్స్ లిమిటెడ్', 'హిందూస్తాన్ పోర్జిలిమిటెడ్'—నమోదుచేయబడినాయి, ఈ కంపెనీలలో మొదటిదానిపై అధికారయుత పెట్టుబడి రు 5 కోట్లు, రెండవ కంపెనీది రు 50 లక్షలు. జూన్‌లో 'సదరన్ మునిటోన్ లిమిటెడ్' అనే మరో పబ్లిక్‌కంపెనీ కూడ నమోదు చేయబడింది, దీని పెట్టుబడి రు 1 లక్ష. మరో అయిదు ప్రయివేటుకంపెనీలుకూడా నమోదు చేయబడినాయి. వాటి అనుమతించబడిన పెట్టుబడి మొత్తం రు 18,05,000.

'శ్రీ వెంకటేశ్వర యూనియన్ చిట్ ఫండ్ లిమిటెడ్' అనే పబ్లిక్ కంపెనీ, ఒక ప్రయివేటు కంపెనీ 'లిమిటెడ్' అయింది. ఎక్స్ట్రిలర్స్ (మద్రాసు) లిమిటెడ్ అనే పబ్లిక్ కంపెనీ, మరో ప్రయివేటుకంపెనీకూడా రద్దు చేయబడినాయి.

ఈ నెలలో జూన్‌లో 'భారత లక్ష్మీబ్యాంకు లిమిటెడ్'ను ఆంధ్రబ్యాంకు లిమిటెడ్‌లో విలీనంచేశారు.

1956 కంపెనీల చట్టంలోని 617 సెక్షను అంశాల ననుసరించి పబ్లిక్ కంపెనీ 'హైదరాబాదు కెమికల్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్' ప్రభుత్వ కంపెనీగా మారింది.

## స్వంతపార్టీ వ్యతిరేకత

రాజకోట, జూలై 14: పట్టుదలద్వారా మన పక్షాలపై విజయాన్ని సాధించి ఏర్పాటయిన స్వతంత్రపార్టీ వ్యతిరేకిస్తుందని ఆ పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసాని నేడు ఇచ్చట విశదపరచేశారు.

## ముఖ్యమంత్రి నిష్కామసేవ

### రాష్ట్రపతి అభినందన

మద్రాసు, జూలై 14: రాష్ట్రపతి డాక్టరు ఎస్. రాధాకృష్ణన్ నేడు హిందూ మతి సార్వజనీనతను ప్రతిపాదించి దేవుని ఎందుకు మర్మకముప్పన్నా లేకపోయినా ధర్మమును నిర్వర్తించే వారిని మతాచారాన్ అంటబడుటకు ఎంచవచ్చని అన్నారు.

ఎస్. కరువయ్య గ్రామణి ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం జీవిత చరిత్రను విడుదల చేస్తూ, శ్రీ భక్తవత్సలం యువజనులలో ప్రార్థన, ప్రాధాన్యతను, నైతిక విలువలను పోషించారని రాష్ట్రపతి చెప్పారు. అధ్యాత్మిక సంస్కృతికి కేంద్రాలు అయిన దేవాలయాల పునరుద్ధరణకు శ్రీ భక్తవత్సలం చేసిన కృషి ప్రత్యేకమనీ పేర్కొనదగిందని డాక్టరు రాధాకృష్ణన్ చెప్పారు.

ఈ అభినందన ఉత్సవము రాజాజీ హాలులో జరిగింది. అనేకమంది పెద్దలు వచ్చారు. కార్యక్రమం శ్రీమతి యం. యల్. వసంతకుమారి ప్రార్థనతో ప్రారంభమైంది. శ్రీ పి. టి. రామనాథన్ రాష్ట్రపతికి స్వాగతము చెప్పారు.

రచయితను ప్రచురణకర్తను అభినందిస్తూ ఇతర దేశాలలో నాయకులు జీవిత చరిత్రలు చాలా మంచివిధాన్నాయనీ, భారత దేశములో రాజకీయ నాయకుల చరిత్రలు తక్కువగా ఉంటున్నాయనీ రాష్ట్రపతి అన్నారు.

రాష్ట్రానికి శ్రీ భక్తవత్సలం చేసిన సేవను ప్రశంసిస్తూ రాష్ట్రపతి ఇలా చెప్పారు. "రాష్ట్ర పరిపాలనలో శ్రీ భక్తవత్సలానికి రెండు దశ్దాల సంబంధంవుంది. దక్షిణాదిన ప్రమాణాలను పెంపొందించుటకు ఇంకా ఆయన కృషి చేస్తూనే ఉన్నారు. ఇటీవల ఆయన మత సమావేశాలు, దేవాలయాల పట్ల చూపుతున్న శ్రద్ధ నాకు తెలుసును. దేవాలయాలను పునరుద్ధరించి వానిని సాంస్కృతిక కేంద్రాలుగా పని చేసేట్లు చేస్తున్నారు. జనము దేవాలయానికి ప్రార్థన కోసమేగాక, జ్ఞాన సమర్పణ కోసమూ కూడా వెడతారు. అన్ని మతాలకంటే మత సంతముల్లోని విశేషం 'సార్వజనీనత' పరమాత్మ ఒక్కడే అయినా ఎవరి బుద్ధికి తోచిన విధంగా ఆ పరమాత్మునికి రూపకల్పన చేసుకొని ఆరాధిస్తూ ఉంటారు. భగవంతునికి అనేక రూపాలు ఉన్నాయి, ద్వారానే ఏకత్వము నిరూపించబడుతోంది.

# 1963 ఆఖరుకు రు 19 కోట్లు బకాయి

హైదరాబాద్, జూలై 14: భూమిశిస్తు, తక్కావీ ఋణాలు, ఎక్సయిజు విక్రయం పన్ను, విద్యుచ్ఛక్తి రెవిన్యూ పద్దులకింద 1963 ఆఖరుకు దాదాపు రు 19 కోటు వసూలు కావలసి వుంది. ఈ మొత్తములో రు 14 కోట్లకు పైగా భూమిశిస్తు తక్కావీ ఋణాలు, విక్రయం పన్నులక్రింద రావలసి వుంది.

నేడు శాసనసభలో రెవిన్యూ మంత్రి వాతపూర్వకముగా ఇచ్చిన సమాధానముద్వారా పాత బకాయి కోటిరూపాయలుగా వుంటుందనీ, ఇందులో భూమిశిస్తు ఒక్కటే రు 82 లక్షలు వున్నట్లు తెలుస్తోంది.

## కామన్వెల్తు విద్యాసభ ప్రతినిధిగా శ్రీ రెడ్డి

హైదరాబాదు, జూలై 14: ఆగస్టు 21 వ తేదీనుండి సెప్టెంబరు 4 వ తేదీ వరకు అట్టావాలో జరిగే కామన్వెల్తు విద్యా సమావేశ ప్రతినిధులలో ఒకరుగా ఉస్మానియా నిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డిని ఎన్నుకున్నారు.

ఈ సమావేశంలో శిక్షణ, అధ్యాపకుల మార్పిడి, పాఠ్య ప్రణాళికలను రూపొందించటం, పాఠ్యపుస్తకాలు, కోర్సులు మున్నగు అంశాలలోపాటు కామన్వెల్తు దేశాల విద్యా సమస్యలకు సంబంధించిన విషయాలను గూర్చి చర్చిస్తారు.

డాక్టర్ రెడ్డి కామన్వెల్తు రాజ్యాలలో విద్యాకోర్సులు, డిగ్రీలను పరస్పరం గుర్తించే సమస్యను గూర్చి ప్రత్యేకంగా చర్చిస్తారు.

ఈ అవకాశాన్ని పురస్కరించుకుని ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సహకారం అందచేస్తున్న అమెరికా, బిటన్, ఫ్రాన్సు విద్యా సంస్థలను సందర్శిస్తారు.

## లేఖలు

### విశాఖలో బస్సుల సౌకర్యాలు

ఆర్యా,

విశాఖపట్నంలో బస్సులు నిర్వీత సమయానికి రాకపోవడం, అలస్యంగా వచ్చిన బస్సులలో జనం కిక్కిరిసి ఉండడంవల్ల ప్రయాణీకులు నానా అగస్తులు పడ్తుండడం జరుగుతున్నది. ఇవ ముఖ్యమైన మహాపట్టణం ఏమిటి అంటే అధిక సంఖ్యాకులకు అవసరమైన స్థలాలకు బస్సులు కొరతగా ఉండటము.

ఉదాహరణకు సింధియా పరిధిలు నాలా వాకనుండి అప్‌లాండ్స్ వాలే రకు వెళ్లే ప్రదేశాలు అధికం కాని ఆ స్థలాలకు బస్సులు రాకపోకలు స్వల్పం. పెద్ద పోస్టాఫీసునుండి ఆంధ్రయూనివర్సిటీ సమీపాలు అలు బస్సులు ఉన్నాయి, అందుచేత ఆ స్థలాలకు వెళ్లాలి అంటే నియమిత కాలంలో నిర్దిష్టమైన బస్సులు లభ్యమవుతూంటాయి. మరొక విషయం ఏమిటి అంటే అప్‌లాండ్స్ వాలేరు వెళ్లాలి అంటే ఆంధ్రయూనివర్సిటీ సమీపాగానే వెళ్లాలి. అటువంటప్పుడు పెద్ద పోస్టాఫీసునుండి ఆంధ్రయూనివర్సిటీ వరకు వచ్చేబస్సులను అప్‌లాండ్స్‌వాలే రు వరకు వచ్చేటట్లు చేయాలి. అటువంటప్పుడు అటు బస్సులవాళ్లకు ఇటు ప్రజలకు చాలా ఆశక్తులుగా ఉంటుంది. రోజు తిరిగే బస్సులకు మరమ్మతులు అవసరమొచ్చినట్లయితే వాటి స్థానే స్పేర్ బస్సులు డిపేట్లు చూడాలి.

సాధారణంగా ప్రయాణీకులు, కండక్టరు, 'సైన్' దగ్గర ఇబ్బంది పడ్తూంటారు. టిక్కెట్లు కరీదులలో కొన్ని సూర్యులు ఉభయులు తాలాభదాయకంగా ఉండే ట్లు చేసినట్లయితే ఎటువంటి ఇబ్బందులు ఉండవు.

బస్సులలో ప్రయాణీకులు పరిధులతగా ఉన్నారా అనే విషయాన్ని కనీసం వారానికి ఒకసారైనా ప్రభుత్వపు శాఖవారు తనిఖీ చేయడం అవసరం.

పై విషయాలను ప్రజల సౌకర్యాల దృష్ట్యా ప్రభుత్వశాఖవారు పరిశీలించాలని అర్థిస్తున్నాను.

(అప్‌లాండ్స్ వాలేరు) —పి. కృష్ణారావు.

* * *

### గ్రామదేవాలయాల సముద్ధరణ

# ధనిక, నిర్ధనిక దేశాల అంతరం రద్దుకు కృషి

## బ్రిటిష్ ప్రధాని పట్ట్రాత్ర ప్రణాళిక

లండన్, జులై 14: కామన్వెల్త్‌లోని సంపన్న జిల్లాలకు బీద దేశాలకు మధ్యగల అంతరాన్ని తొలగించటానికి బ్రిటిష్ ప్రధానమంత్రి సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ పట్ట్రాత్ర ప్రణాళిక ఒకదానిని ప్రతిపాదించారు.

కామన్వెల్త్ ప్రధానమంత్రుల సభకు హాజరవుతున్న నాయకులందరూ యీ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు, చాలమంది ప్రతినిధులు వాటిని బలపరస్తూ స్థూలంగా హామీ యిచ్చినట్లు నిత్యసహచరులు పేర్కొంటున్నారు.

ఉత్తరార్ధగోళంలోని శ్వేతజాతుల ధనిక దేశాలుగాను, దక్షిణార్ధగోళంలోని వర్ణజాతుల నిర్ధనికదేశాలుగాను, ప్రపంచం రెండుగా విడిపోయే ప్రమాదం ఉన్నదని సర్ అలెక్ బ్రిటిష్ వారు తాముచేసిన పెక్కు ప్రసంగాలలో హెచ్చరించి ఉన్నారు.

పేదదేశాలు అర్థికాభివృద్ధికై ఆస్ట్రేలియా కెనడా, న్యూజిలాండ్‌లాంటి కామన్వెల్త్‌లోని సమృద్ధదేశాల తోడ్పాటును తాను అర్థిస్తానని బ్రిటిష్ ప్రధాని విశదంచేశారు.

ప్రపంచ జనాభాలో హ్నాన్నవంతు నివసిస్తున్న బహాజాతుల కామన్వెల్త్ సమస్యలు, ప్రపంచాన్ని నేడు ఎదుర్కొంటున్న అర్థిక అమత్య ప్రతిష్టంభనలో ప్రధానాంశమని సర్ అలెక్ అన్నారు.

కామన్వెల్త్‌లో యీనాడు కనిపిస్తున్న విభిన్నదృక్పథాలే దానికిగల సౌన్నిత్యాన్నిస్తాయన్నారు.

తరువాత బ్రిటిష్ ప్రధానమంత్రి యీ దిగువ ప్రతిపాదనలను సమర్పించినట్లు యీ వర్గాలవారు తెలిపారు.

1. కామన్వెల్త్ అభివృద్ధి ప్రాజెక్టులు, సాంకేతిక సహాయపు ప్రాజెక్టులను ఏదైనా ఒకదేశం ప్రారంభించాలని అయితే సహకార ప్రాతిపదికపై దానివి అమలు జరగాలని బ్రిటన్ ప్రతిపాదించింది.

ఈ విషయంలో పెద్దఎత్తున సహాయం చేయటానికి తాను సిద్ధంగాఉన్నా యితరకామన్వెల్త్ దేశాలుగూడా సహాయం యివ్వటానికి సిద్ధంగా ఉండాలని బ్రిటన్ ఆశిస్తున్నది.

2. శిక్షణనిచ్చుటకు పెట్టుబడి సహాయం: ఈ రంగంలో తన సహాయాన్ని వచ్చే అయిదు సంవత్సరాలకు 50 లక్షల స్టెర్లింగ్‌ను పెంచాలని బ్రిటన్ నిర్ణయించింది. ఇతర కామన్వెల్త్ దేశాలుగూడా ముందుకు వచ్చి తమ సహాయాన్ని పెంచాలని కోరింది.

3. పరిపాలనలో శిక్షణ: పరిపాలన సిబ్బంది శిక్షణకు, బ్రిటన్‌లోని ఒక మాతృ విశ్వవిద్యాలయ సహకారంతో ఒకవంతు స్థాపనకు బ్రిటన్, అర్థిక సహాయంచేస్తుంది. అధ్యాపక సిబ్బందిని, కామన్వెల్త్ దేశాలనుంచి తీసుకోవటం జరుగుతుంది.

4. కామన్వెల్త్ విధి: కామన్వెల్త్‌లో వైద్యులు, న్యాయవాదులు, ఇతరవృత్తుల వారిమధ్య సన్నిహిత్యాన్ని పెంపొందించేందుకు ఒక మాతృసంస్థను వెలకొల్పటానికి కావలసిన 250 వేల స్టెర్లింగ్‌లో అర్ధభాగాన్ని బ్రిటన్ భరించటానికి సిద్ధంగాఉంది.

5. కామన్వెల్త్ వైద్యసహాయ: వైద్యసహాయం ముఖ్యంగా ఏయే ప్రాంతాల్లో అవసరమయ్యేది నొక్కి చెప్పటానికి 1965 లో కామన్వెల్త్ వైద్యసహాయ ఒకటి జరపాలని సర్ అలెక్ సూచించారు.

6. కామన్వెల్త్ పార్లమెంటరీ సంఘానికి ఆర్థిక సహాయం: కామన్వెల్త్ పార్లమెంటు సభ్యులమధ్య రాకపోకలను ప్రోత్సహించాలని బ్రిటిష్ ప్రధాని, ప్రతినిధుల గోష్ఠిలో మాచించారని యీ వర్గాలవారు తెలిపారు.

కామన్వెల్త్ అధికారులు, యీ ప్రతిపాదనలను వివరంగా పరిశీలించటానికి అంగీకారం కుదిరినట్లు కామన్వెల్త్ వర్గాలవారు వెల్లడించారు.

---

ఢాకా, జులై 14: జమత్-ఏ-ఇస్లామీ పక్షంపై విధించిన నిషేధాజ్ఞను తొలగించవలసింది తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ఆ రాష్ట్రం హైకోర్టు ఆజ్ఞాపించింది. ఈ ఉత్తర్వుపై అప్పీలుకు అనుజ్ఞనిచ్చింది.

## 15వ రాజ్యాంగ సవరణ

### హైకోర్టులో రిట్‌పై న్యాయమూర్తి ఉత్తర్వు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 14: న్యా. గోపాలకృష్ణ వారియర్ నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రాజ్యాంగము 15 వ సవరణచట్టము (1963) చెల్లదంటూ శ్రీ ఎస్. సూర్యప్రకాశమువేసిన రిట్‌ను దాఖలుచేసుకొన్నారు.

ఈ సవరణ చట్టమువ్యాపా న్యాయమూర్తుల వయః పరిమితిని 60 నుంచి 62సంవత్సరాలకు హెచ్చించారు.

ప్రధానన్యాయమూర్తి శ్రీ పి. నరసింహారెడ్డి న్యాయమూర్తి గా వుండటానికివీల్లేదని అర్థిస్తూ దరఖాస్తుదారుడు వాదించారు.

"ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి 16-7-49 న భారత ప్రభుత్వ చట్టముక్రింద న్యాయమూర్తిగా నియమించబడినారనీ వారి ఉద్యోగ కాలపరిమితి 60 సంవత్సరాలు వచ్చేవరకు వుంటుందని నిర్ణయించబడిందనీ, రాజ్యాంగము 368 సూత్రములో నిర్దేశించిన క్రమం ప్రకారము జరుగనందున 15 సవరణ చెల్లదనీ" అర్థిదారుడు వాదించారు. ఒక్కవేళ చెల్లినా అది వెనుకటి కాలానికి వర్తించదని ఆయన అన్నారు.

ప్రధాన న్యాయమూర్తికి 1964 జులై 1 తో 60 ఏళ్లు నిండినందున జులై 2 నుండి ఆయనను న్యాయమూర్తిగాగాని, ప్రధాన న్యాయమూర్తిగాగాని పనిచేయకుండా నిరోధిస్తూ ఆదేశించవలసిందిగా అర్థించారు.

న్యాయమూర్తి అర్థిని దాఖలు చేసుకొని నోటీసులు జారీచేయవలసిందిగా ఉత్తర్వు చేశారు.

ఇల్లాంటి అర్థి నొకదానిని కలకత్తా హైకోర్టు త్రోసివేయగా ప్రస్తుతము సుప్రీంకోర్టులో అప్పీలు వదుస్తోంది.

## రాష్ట్రప్రభుత్వం పెట్టుబడిపెట్టిన సంస్థలు

### పరిశీలకసంఘం విషయమై ప్రభుత్వ వైఖరి

హైదరాబాదు, జులై 14: కేంద్రప్రభుత్వం పెట్టుబడిపెట్టిన సంస్థలు పనిచేస్తున్న తీరుతెన్నులను పరిశీలించేందుకు ఇటీవల నియమించబడిన పార్లమెంటరీసంఘం కార్యకలాపాలను కొంతకాలంపాటు పరిశీలించినతరువాతనే ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులలో అలాంటి సంఘాన్ని నియమించే విషయమై ఒక నిర్ణయానికి రావాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించినట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## 20 ఏళ్లు పనిచేసినా ఖాయంకాని ఉద్యోగులు

### తపాలాశాఖలో పరిస్థితి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 13: ఇక్కడ తపాలా శాఖలో పనిచేస్తున్న ఒకవ్యక్తికి ఉద్యోగం ఖాయమైంది కాని 22 ఏళ్ళ బట్టి ఉద్యోగం చేస్తున్న అతని తండ్రికి మాత్రం ఇంకా ఉద్యోగం ఖాయం కాలేదు.

రెండు దశాబ్దాలకు పైగా ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ ఇంకా ఖాయం చేయబడని తపాలాశాఖ ఉద్యోగులు నాలుగు మంది దాకా ఉన్నారని తెలుస్తున్నది.

తంతి, తపాలా శాఖ ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధి ఒకరు ఈ శాఖలో జరుగుతున్న జాప్యాన్ని గూర్చి ప్రస్తావిస్తూ ఈ నలుగురు తాత్కాలిక ఉద్యోగులకు ఉద్యోగాలను ఖాయం చేయాలని తపాలా ఉద్యోగాల డైరెక్టరు—జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు కాని స్థానిక తపాలాధికారులింకా నిద్రపోతున్నారని అన్నారు. అయం హైదరాబాద్‌లో వుంటుంది.



భద్రాద్రి గర్భాలయం పరిస్థితి: ఆ నిచ్చెన నిలిపివున్నదే గర్భాలయం వున్నచోటు. మట్టూ త్రవ్వివున్న బ్రహ్మాండమైన గోతులను చూడవచ్చు.

## భద్రాద్రి వ్యవహారం

### ఇంజనీరు ఏర్పాటుకు మంత్రికి తెన్నేటి లేఖ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 13: వర్షాకాలం వచ్చినందున సగగట్టిన భద్రాద్రి రామాలయాన్ని పునర్నిర్మాణాలపై నిర్మించటానికి ప్రభుత్వం వెంటనే ఒక ఇంజనీరును ఏర్పాటుచేయాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం దేవాదాయశాఖమంత్రికి ఇవ్వాళ ఒక జాబు వ్రాసినట్లు తెలుస్తున్నది.

ఉద్ధరణ సంఘాధ్యక్షులు శ్రీ పల్లాంగిరి చంద్రమౌళి ప్రభుత్వం పిలిచినప్పటికీ రేపు ఇక్కడకు రావడంలేదని, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఏల్లూరు, గుంటూరు వెళ్ళినప్పుడు తమ అభిప్రాయాన్ని తెలుపగలమని వర్తమానం పంపినట్లు చెప్పుకుంటున్నారు. మాజీ దేవాదాయ మంత్రి ఈ రహస్యమైఖరికి ప్రభుత్వంవారు చాలా క్లేశపడుతున్నారని తెలుస్తున్నది.

14 న హైదరాబాదులో జరుగనుండనున్న పండితుల సమావేశం జరిగే నాటికి ఇప్పటికి కనిపించడంలేదు. కొత్తప్రమాణం మీద కట్టకుండా ప్రభుత్వంమట్టుకు ఉద్ధరణ సంఘమునకు అంత విధించింది.

## పారిశ్రామిక శాంతి తీర్మానం అమలు

### కార్మికమంత్రి అధ్యక్షతను సంఘం ఏర్పాటు

హైదరాబాద్, జులై 13: పారిశ్రామిక శాంతి తీర్మానము అమలును, రాష్ట్రంలో కార్మిక పరిస్థితిని పరిశీలిస్తూవుండే నిమిత్తం కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షతక్రింద ప్రభుత్వము ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఈ సంఘంలో ప్రభుత్వము తరఫున ప్రభుత్వ పారిశ్రామికశాఖ రెండవ కార్యదర్శి, ప్రత్యేక కార్యదర్శి, పబ్లిక్ వర్క్సు శాఖ కార్యదర్శి, హోం (పోలీసు) శాఖ డిప్యూటీ కార్యదర్శి సభ్యులుగా వుంటారు. లేబరు మీషనరు సభ్యుడుగాను కార్యదర్శిగా పనిచేస్తారు.

యజమానుల తరఫున ఆంధ్ర వాణిజ్య మండలి సికింద్రాబాద్ అధ్యక్షుడు శ్రీ జి. కె. భువల్కా, ద. భా. యజమానుల ఫెడరేషన్ తాలూకు శ్రీ రామానందరావు, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలి తాలూకు శ్రీ ఎస్. ఎస్. కార్ట్‌మాస్టరు.

కార్మికుల తరఫున శ్రీ యం. గోవిందాచారి (హింద్ మజ్దూర్ సంఘం), శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి (అం. ప్ర. ప్రేడు యూనియన్ కాంగ్రెసు) జాతీయ కార్మిక కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నవాజ్ ఖాన్ సభ్యులుగా వున్నారు వీరందరు ఒక సంవత్సరము వరకు సభ్యులుగా వుంటారు. సంఘ కార్యాలయం హైదరాబాద్‌లో వుంటుంది.

## పరిషత్తు, సమితుల చట్టానికి సవరణ బిల్లు

### ప్రతిపాదించేహక్కు ప్రభుత్వానికి కలదని శాసనసభ సభాపతి నిర్ణయం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14: జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల చట్టాన్ని సవరించే బిల్లును ప్రతిపాదించేందుకు ప్రభుత్వానికిగల హక్కును సవాల్ జేస్తూ ప్రతికూల పక్షాలవారు తెచ్చిన "ఆక్షేపణలకు" 'అస్కారం' లేదని శాసనసభ సభాపతి బి. వి. సుబ్బారెడ్డి నేడు నిర్ణయించారు.

ఈ చట్టానికి సవరణను ప్రతిపాదించే హక్కు ప్రాంతీయ సంఘానికీ, ప్రభుత్వానికీ కూడా కలదని సభాపతి అన్నారు.

అటుపైన సభవారు సవరణ బిల్లుపై చర్చ ప్రారంభించారు. పంచాయతీ రాజ్యపు మంత్రి ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య తన బిల్లును సారాంశం వివరిస్తున్నారు.

శ్రీ లక్ష్మీనరసయ్య నిన్న ఈ బిల్లును సభముందుకు తెచ్చినప్పుడు ప్రతికూలపక్షాల వారు ఆక్షేపణలపై ఆక్షేపణలు తెలిపారు.

సవరణబిల్లు ప్రత్యేకించి అందులోని సరికొత్త సవరణ, ఈబిల్లు ఆశయం లక్ష్యాలను మీకున్నవనీ కనుక సక్రమం కానీ స్వతంత్ర పార్టీ సభ్యుడు పి. రాజగోపాలనాయుడు ఆక్షేపణ తెలిపారు. ఇది వేరే ఒక బిల్లుగానే ఏంచదగినదనీ సవరణ బిల్లుగా భావించరాదనీ ఆయన అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇట్లా అన్నారు: ఏ బంధనం ప్రకారం ఏ సవరణ బిల్లు అయినా అనేక చట్టం అధులకులోబడి వుండాలనీ జరిగిన ఎన్నికలను సక్రమంచేయటంలో ఎన్నిక పదవులుకూడా తిరిగి సక్రమం చేయబడితే రాజ్యాంగ విరుద్ధం అవుతుంది.

శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, వెల్లంకి విశ్వేశ్వరరావు, కె. ఏల్. నరసింహారావు, ఎ. వెంకటేశ్వరరావు ప్రభృతులు రాజ్యాంగ విరుద్ధమైన ఈ బిల్లును శాసనసభచేత ఆమోదింపజేయరాదని అన్నారు. న్యాయమంత్రి పి. నరసింహారావు, పంచాయతీ రాజ్యమంత్రి ఈ బిల్లును చర్చించే హక్కు సభకు పూర్తిగా కలదన్నారు. ఈ వాదప్రతివాదాలుపూరి కాకముందే సభ నాయిదావడింది.

## నెల్లూరు జిల్లాలో ఆహార పరిస్థితి

హైదరాబాదు, జులై 14: శ్రీ జి. సి. కొండయ్య ఎం. ఎల్. ఎ. నేడు ఉదయం ముఖ్యమంత్రిని, వ్యవసాయమంత్రిని కలుసుకుని, నెల్లూరులోని హార క్లిష్టపరిస్థితిని గూర్చి వారికి విజ్ఞప్తి చేశారు.

బియ్యం, ధాన్యం ధరలను నిర్ణయించాలని నెల్లూరులోని నరస ధరల అంగళ్లకు తగు మొత్తంలో నెల్లూరు బియ్యాన్ని సరఫరా చేయాలని శ్రీ కొండయ్య కోరారు. నెల్లూరు జిల్లాలోని అన్నిపట్టణాలు, ముఖ్యగ్రామాలలో మరికొన్ని నరస ధరల అంగళ్లను తెరవాలనికూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తామని ముఖ్యమంత్రి, వ్యవసాయమంత్రి హామీయిచ్చారు.

## పంచాయతీ సమితులు పరిషత్ బిల్లుకు ఆమోదం

హైదరాబాద్, జులై 14: ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్ చట్ట సవరణ బిల్లును ఆమోదించింది.

ద్వితీయ పఠనానంతరము ప్రతిపక్ష సభ్యులందరు తమ సవరణలను అంగీకరించని ప్రభుత్వ మొండివైఖరికి అసమ్మతిగా సభను డి నిష్క్రమించారు.

అంతకుముందు సవరణ బిల్లును ప్రాంతీయ సంఘానికి, పెక్కు కమిటీకి మరల పంపాలంటూ వచ్చిన సవరణలను సభవారు నిరాకరించారు.

## అసంపూర్తిగావున్న 2వ ప్రణాళికపథకాలు

హైదరాబాద్, జులై 14: 1963 ఆఖరుకు ఆంధ్రప్రదేశ్‌లో 489 ద్వితీయ ప్రణాళికా పథకాలు అసంపూర్తిగా వున్నాయి.

నేడు శాసనసభలో ప్లానింగ్‌శాఖ మంత్రి ఈ పనులు పూర్తి అవడానికి 39,233.42 లక్షలు కావలసి వుంటుందని వ్రాతపూర్వకముగా తెలియజేశారు.

టాంకులు: ఫ్రిగేట్లు నిర్మాణం

## భారత్‌కు సహాయంపై పాశ్చాత్యుల తాత్సారం

న్యూఢిల్లీ, జులై 14:

భారత రక్షణ వ్యవస్థకు అత్యంతావశ్యకమయిన తేలికరకం టాంకులను, ఫ్రిగేట్లను పాశ్చాత్య రాజ్యాలు వ్యాపార సంస్థల, ప్రభుత్వాల సహకారంతో భారతదేశంలోనే తయారు చేసుకునే విషయమై జరుగుతున్న సమాలోచనలు ఇంతవరకూ ఫలప్రదం కాలేదని తెలుస్తోంది.

ఈ కారణంగా, ఆగస్టు 28 వ తేదీ నుంచి మూడు రెండువారాలపాటు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ సోవియట్ యూనియన్‌లో పర్యటించనున్న ప్రతినిధివర్గం, తేలికరకం టాంకుల నిర్మాణంలో రష్యా సాంకేతిక సహకారం పొందడానికి గల అవకాశాలను పరిశీలించగలదనికూడా తెలియవచ్చింది.

భారతదేశం తన సైన్యానికి కావలసిన మధ్యరకం టాంకులను తయారు చేసుకునేందుకు, బ్రిటిష్ వ్యాపారసంస్థ "వైకర్స్ ఆర్మ్‌స్ట్రాంగ్" సహకారంతో మద్రాసు సమీపాన గల ఆవడివద్ద ఇదివరకే ఒక కర్మాగారం ఏర్పాటు చేసుకున్నది.

అయితే సాయుధ శకటాలు వెళ్లడానికి వీలుకాని దుర్గమప్రాంతాలకు విమానాలమీద రవాణాచేయడానికి వీలైన తేలికరకం టాంకులు తయారు చేసుకోగలిగేందుకు భారతదేశం ప్రైవేటు వ్యాపారసంస్థ "ఎ. ఎం. ఎఫ్" లోనూ, "వైకర్స్" సంస్థతోనూ మంతనాలు జరుపుతోంది: ఈ మంతనాలు ఎంతకీ తెగకపోవడంవల్ల భారతదేశం ఇప్పుడు ఈ విషయమై సోవియట్ యూనియన్ సహాయం పొందడానికి ప్రయత్నించగలదని తెలుస్తోంది.

పాశ్చాత్య వ్యాపారసంస్థలతో మంతనాలు కేవలం అంతమాత్రం లేకుండా సాగడానికి రాజకీయాలే కారణమని పాశ్చాత్యపరిశీలకులు భావిస్తున్నారు.

అలాగే ఫ్రిగేట్లను మనదేశంలోనే తయారు చేసుకునేందుకు 1 కోటి పౌనులు పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది. ఈ సత్తా కానికి, సైనిక సహాయ కార్యక్రమం క్రింద లోడ్పాటు అలింగజేసే అవకాశాన్ని బ్రిటన్ పరిశీలిస్తున్నదని కాని, ఇటీవల లండన్‌లోని అధికారవర్గాలలో ఈ విషయమై అభిప్రాయ భేదాలు వచ్చినట్లు తెలుస్తోంది.

భారత వౌకాబలానికి కావలసిన ఫ్రిగేట్లను భారతదేశంలోనే నిర్మించుకునేందుకు అవసరమైన ఆర్థికసహాయాన్ని, సైనిక సహాయం నుంచి అలింగజేయడానికి లండన్‌లోని కొందరు ఉన్నతాధికారులు సుముఖంగా లేని న్యూఢిల్లీకి అందిన వార్తలు తెల్పుతున్నాయి.

(పి. టి. ఐ, నాఫెన్)

## మద్రాస్ బార్ కౌన్సిల్

మద్రాసు, జులై 4: అడ్వకేట్ జనరల్ శ్రీ [illegible] రెడ్డి శ్రీ వి. టి. [illegible] మద్రాస్ బార్ కౌన్సిల్ [illegible] ఎన్నికయ్యారు. జులై 12 న జరిగిన ఎన్నికలకు ఉపాధ్యక్షుడు శ్రీ కె. ఎస్. నాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ వెంకటరమణమూర్తికు సంతాపము తెలుపుతూ తీర్మానమును ఆమోదించారు.

శ్రీ ఎస్. గోవిందస్వామినాథన్‌ను మరల అటార్నీ జనరల్ కార్యాలయంలో నియమించి (ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది.

శ్రీయుతులు కె. రాజా అయ్యర్, ఆర్. కె. [illegible] అయ్యంగార్, కె. ఎస్. నాయుడులతో బహుమతులు శ్రీ ఎస్. వాలాయుధస్వామి శాస్త్రి (మధుర), కె. ఎస్. బాలాజీ (తిరునెల్వేలి), యం. టి. మూర్తి (ఉదకమండలం) లతో పలువురికి కొందు క్రమశిక్షణ చర్యలు సంఘానికి చేపట్టారు.

## టోకియోలో ప్రేలుళ్లు

టోక్యో, జులై 15: టోక్యోలో హవేరా విమానాశ్రయం సమీపంలోవున్న గిడ్డంగులలో ప్రేలుళ్లు సంభవించి కనీసం 31 మంది వాటిలో చనిపోయినట్లు తెలుస్తున్నది.

ఇంతవరకు దగ్ధమైన ఆ గిడ్డంగులలోనుంచి బాగా వాలిపోయిన 8 శవాలను బయటికి లాగారు.

160 ఫైర్‌ఇంజన్లు ఈ సందర్భంలో అన్నిచ్చి మంటలార్పడానికి పనిచేశాయి.

## శ్రీ కామరాజ్ జన్మదినోత్సవ నిర్వాహకసంఘము కార్యక్రమము

**16-7-64 గురువారం**

సా॥ 6 గంటలకు: మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షతన "పల్లవూర్తి భవన్", 54, జనరల్ పాటర్స్ రోడ్, మద్రాసు-2 వద్దు శ్రీజయప్రకాశ్ నారాయణచే "ప్రజాస్వామ్య సాంఘిక వ్యవస్థ" పుమోళనము.

సా॥ 6 గంటలకు: శ్రీ వాసుకుల్ రాజలింగం పిళ్లై అధ్యక్షత – తేనాంపేట, కాంగ్రెసు మైదానంలో శతజయంతి.

రా॥ 9 గంటలకు: తేనాంపేట కాంగ్రెసు మైదానములో శ్రీ విశ్వనాథం, శ్రీ రామమూర్తిగార్లచే సంగీతకచ్చేరి.

— టి. ఎస్. పి. పి.


# 25,000 రూపాయిలు కొత్త-ఫార్గో కొనడానికి చెల్లించడానికి (24కు బదులు) 30 మాసాలు!



సుందరమ్ ఫైనాన్స్ లిమిటెడ్ క్రొత్త ఫార్గో కొనడానికి రూ 25,000 లు అడ్వాన్స్ ఇస్తుంది - ఈ సొమ్ము 24 మాసాలలో చెల్లించడానికి బదులు ఇప్పుడు 30 మాసాల లోపుగా చెల్లించండి. ఇన్‌వాయిసింగ్ తేదీ లగాయితు 30 రోజులకు బదులు 60 రోజుల తరువాత మొదటి చెల్లింపు ప్రారంభింపవచ్చు, మిగతా సొమ్ము 28 సులభమాసవారీ వాయిదాలలో చెల్లించండి. క్లుప్తంగా చెప్పాలంటే అప్పును పూర్తిగా ప్రతిమాసము మీ క్రొత్త ఫార్గో మీద వచ్చే లాభంతో చెల్లించవచ్చు.

ఇతర వివరములకు, మాకు వ్రాయండి: టి వి సుందరమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్,
మధురై - తిరుచి - తిరునల్వేలి - పుదుక్కోటై - శేలమ్ - కోయంబత్తూరు - త్రివేంద్రమ్
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు - బెంగుళూరు - శికింద్రాబాదు (వ)




గోతులలోకి దిగివెళ్ళలేక భక్తులు దూరంగా ధ్వజస్తంభంవద్ద నిలుచునే సీతారాములకు నమస్కారంచేసి పోవలసి వస్తున్నది.

# గోవా ప్రేలుళ్ల ఉదంతం

## రేడియో సాంకేతికుని అరెస్టు

పాంజిమ్, జులై 14: జూన్ 20 న గోవాలో జరిగిన బాంబు ప్రేలుడులకు సంబంధించి—పోలీసులు నేడు ఇచ్చట దదుమైళ్ల దూరంలోవున్న బాంబోలిమ్ అనేచోట తంతి శుపాలాశాఖకు చెందిన వైర్‌లెస్ కేంద్రంలో పనిచేస్తున్న రేడియా సాంకేతికుణ్ణి ఒకణ్ణి అరెస్టుచేశారు. ఇంతవరకు ఈ ప్రేలుడుల సందర్భంగా 12 మందిని అరెస్టు చేశారు.

ఈ ప్రేలుడుకు సంబంధించి పోలాపూర్‌లో అరెస్టు చేయబడిన జాన్‌ఫ్రాన్సిస్ లజారిస్‌ను ప్రశ్నించే నిమిత్తం ఇచ్చటకు తీసుకువచ్చారు.

టాక్సీడ్రైవరు హోసిమ్‌ఖాన్ ఇంకా పట్టుబడలేదు.

# కాశ్మీర్‌లో కాంగ్రెస్ సంస్థ ఏర్పాటు

## తథ్యం: త్వరలోనే నిర్ణయం

శ్రీనగర్, జులై 14: జమ్మూకాశ్మీర్‌లో కాంగ్రెస్‌సంస్థ ఏర్పాటు తథ్యమని, త్వరలోనే ఈ విషయంపై నిర్ణయం జరగగలదని తెలుస్తున్నది.

అయితే ఈ వ్యవహారంలో ఇప్పుడు తేలవలసిన సమస్య ఒక్కటేవుంది. ఇప్పుడువున్న జాతీయ కాన్ఫరెన్సును కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థనుగా చేయడమా? లేక కొత్తగా కాంగ్రెస్ సంస్థను ఏర్పాటుచేయడమా? ఈ విషయం ఒక్కటే ఇంకా తేలలేదని తెలుస్తున్నది. ఒక్క 'బక్షీ గులాం మొహమ్మద్ తప్ప తక్కిన జాతీయ కాన్ఫరెన్సు నాయకులలో చాలామంది కాంగ్రెస్‌ను కాశ్మీర్‌లో ప్రత్యేక సంస్థగా, నూతనంగా ఏర్పాటుచేయడమే మంచిదని, చావుబ్రతుకుల్లోవున్నజాతీయకాన్ఫరెన్సుతో పాత్తు కాంగ్రెస్‌కు పనికిరాదని భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్‌లో కాంగ్రెస్ వ్యవస్థాపన విషయమై 1951 లోనే శ్రీ జి. ఎం. సాదిక్ కాంగ్రెస్ అధిష్ఠానవర్గంవారికి కొన్ని సూచనలు చేసివున్నారు. కాని అనేక కారణాలవల్ల అప్పటి, ఇప్పటికి అది జరగలేదు. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. జాతీయ కాన్ఫరెన్సులో అధికసంఖ్యాకులు కాశ్మీర్‌లో కాంగ్రెస్ ప్రవేశాన్ని బలపరుస్తున్నారు. ఇటీవల శ్రీ సాదిక్ తిరిగి ఈ విషయమై కాంగ్రెస్ అధ్యక్షునితో మంతనాలు సాగించివున్నారు. ఆలోచనాసంతంలోగా ఈసమస్యపై ఒక నిర్ణయం జరుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సాదిక్‌కు హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. (ఐ. పి. ఐ)

## ఇళ్లుకూలి ఇద్దరి మృతి: ముగ్గురికి గాయాలు

న్యూఢిల్లీ, జులై 14: పాతఢిల్లీలో ఒక ఇళ్లుకూలి ఇద్దరు స్త్రీలు మరణించారు. ముగ్గురు గాయపడ్డారు.

భారీవర్షాలవల్ల ఇళ్లుకూలిన సంఘటనలో ఇంతవరకు తెలిసినదాన్నిబట్టి 12 మంది మరణించారు.

న్యూఢిల్లీలో వారం లోజులపాటు ధారాపాతంగా వానలు కురవటంతో, ఆదివారం ఉదయం ఢిల్లీ గేటు సమీపంలో జనం క్రిక్కిరిసి ఉంటున్న ఒక ఇరుకుసందులో రెండంతస్తుల ఇల్లు కూలిపోయింది. ఈ విషాద సంఘటనలో ఒక యువతి, తొమ్మిదిమంది పిల్లలు మొత్తం పదిమంది ప్రాణాలను కోల్పోయారు. కూలిపోయిన ఇంటిని చిత్రంలో చూడవచ్చును.

# దక్షిణాదిని ఏరాష్ట్రానికి ఆరాష్ట్రంగా బియ్యానికి గరిష్ఠ ధరలు ఏర్పాటు

## మద్రాస్ సభలో అంగీకారం: వారం రోజుల్లో ధరల ప్రకటన

మద్రాస్, జులై 14:

దక్షిణ మండలంలో బియ్యానికి టోకు, చిల్లర ధరలను గరిష్ఠ ప్రమాణములో నిర్ణయించి కేంద్రప్రభుత్వము వచ్చేవారములో ప్రకటిస్తుంది.

జులై 17 లోగా రాష్ట్రాలు తమకు ప్రతిపాదనలు పంపిస్తాయనీ అప్పుడు కేంద్రము ప్రతిరాష్ట్రములోను చెల్లుబడిఅయ్యే ధరలను ఏర్పాటుచేసి ప్రకటిస్తుందని కేంద్రఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఈ ధరలు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రానికిగా వుంటాయి.

ఇవాళ సచివాలయంలో దక్షిణాది ఆహార మంత్రుల సమావేశము జరిగింది. మైసూరు ఆహార మంత్రి తప్ప తక్కిన రాష్ట్రాలఆహార మంత్రులు హాజరైనారు. కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతను ఈ సమావేశము జరిగింది.

టోకు వ్యాపారుల స్థాయిలోను, వాడకము దార్ల స్థాయిలోను బియ్యానికి గరిష్ఠ ధరలు నిర్ణయించవలసిన అవసరమున్నదని ఈ సమావేశములో అంగీకరించబడింది. ఆ అనంతరము పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాలు ఈ గరిష్ఠ ధరలను సక్రమంగా కట్టుదిట్టంగా అమలు జరిపేందుకు తమ ఏర్పాట్లనువెను వెంటనే చేయడానికి అంగీకరించినట్లు తెలియజేశారు.

ఇప్పుడు ఏర్పాటు చేసే ధరలు పంట ఎద్దడి కాలములో మాత్రమే అమల్లో ఉంటాయని ఇప్పుడు ఈ సభలో జరిగిన నిర్ణయాలు సభకు హాజరుగాని మైసూరు ఆహారమంత్రి శ్రీ యం.వి. కృష్ణప్పకు తెలియజేయబడగలదని శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

మద్రాస్ మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ మాట్లాడుతూ కేంద్రము నిర్ణయించే ధరలను అమలు పరచడానికి మద్రాసు ప్రభుత్వము కట్టుదిట్టమైన ప్రత్యేకపు ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు.

కేంద్రము నిర్ణయించే ధరలు వచ్చే డిశంబరు దాకానే అమల్లో ఉంటాయనీ కొత్త పంట లు రాగానే కొత్త ధరలు నిర్ణయింపబడవచ్చునని తెలియజేస్తున్నది.

ఈ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ తరపున వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి మద్రాస్ తరపున పరిశ్రమల మంత్రి శ్రీ వెంకట్రామన్ ఆహారమంత్రి శ్రీ మునాడియార్ కేరళ తరపున శ్రీ ఇ.పి.పాలప్పలు హాజరయ్యారు. వీరితోపాటు ఈ చర్చలలో సివిల్ సరఫరాల కమీషనర్లు కొందరు, ఆహారశాఖల ఉద్యోగులు కూడా పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ తరపున ఆహార వ్యవసాయ శాఖ జాయింటు కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్. శాస్త్రి, సివిల్ సరఫరాల డైరెక్టరు శ్రీ యం. గోపాలకృష్ణన్‌లు హాజరయ్యారు.

కేంద్ర ఆహార మంత్రి నేడు రాష్ట్ర ఆహార వ్యాపారస్థులను మిల్లర్లను కూడా కలుసుకున్నారు. ఈ సమావేశంకూడా సచివాలయంలోనే జరిగింది. ఈ సందర్భములో శ్రీ సి. సుబ్రహ్మణ్యం వీరితో ధరల సమస్యను గూర్చి చర్చించారు. దాదాపు అరగంటసేపు ఈ చర్చలు జరిగాయి.

ఆ తరువాత పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ తాను ధరల ఏర్పాటు విషయంతన మనస్సులో ఉన్న అభిప్రాయాలను చర్చలతో వివరించానని ఈ ధరల పరిధులలో వ్యాపారము నడిపించవలసిందిగా వారిని కోరానని అందుకు వారు అంగీకరించారని చెప్పారు.

## తూ. పాక్ శరణార్థులకు పునరావాస సౌకర్యాలు

### ఆదిలాబాద్ జిల్లాలో 12 వేల ఎకరాలు సర్వే

న్యూఢిల్లీ, జులై 15: తూర్పు పాకిస్తాన్‌నుంచి కాందిశీకులై తరలివచ్చిన 12 వేల వ్యవసాయ కుటుంబాలకు పునరావాస సౌకర్యాలు కల్పించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదిలాబాదు జిల్లాలో 12 వేల ఎకరాల భూమిని సర్వే చేయిస్తున్నది.

ఒరిస్సాలో 5 వేల కుటుంబాలకు పునరావాస సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ రాష్ట్రంలో ఒక స్కీము ను తయారుచేసి పెంపొందానికి అందించింది.

గుజరాత్ ప్రభుత్వం వెయ్యి కుటుంబాలకు పునరావాస సౌకర్యాలు కలిగిస్తుంది.

ఈ శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కల్పించే నిమిత్తం కేంద్రం ఇంతవరకు 5 రాష్ట్రాలకు—మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, త్రిపుర, బీహార్‌లకు—23 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

## మహావీర్ త్యాగితో బాల్సు మంతనాలు

అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ నేడు కేంద్ర పునరావాసమంత్రి శ్రీ మహావీర్ త్యాగిని కలుసుకొని ఆయనతో గంటపాటు మంతనాలు జరిపారు. ఈ మంతనాలు తూర్పు పాకిస్తాన్ శరణార్థుల సమస్యకు సంబంధించి జరిగినట్లు తెలుస్తున్నది. ఇంతవరకు 5 లక్షల మంది శరణార్థులు తూర్పు పాకిస్తాన్‌నుంచి భారత్‌లో ప్రవేశించారు.

## సుబ్రహ్మణ్యం కార్యభారం

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు కేంద్ర ఆహారవ్యవసాయ శాఖను గురించి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రినిగురించి క్వీన్‌మేరీ కళాశాలల స్వర్ణోత్సవ సందర్భములో ఒకటి రెండు మాటలు చెప్పారు.

"కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ పెద్ద అదృష్టముతో కూడిన శాఖ కాదు. అందుచేత సర్వమైన అదృష్టము శ్రేష్ఠతమముగా ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని వరించగలదని కోరుకుంటున్నాను" అని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు: "ఈ శాఖ వ్యవహారాలను కొత్త పద్ధతుల్లో పెట్టేందుకు శ్రేష్ఠతముడైన వ్యక్తిని పంపించాము. శ్రీ సుబ్రహ్మణ్యం ఈ పనిని చక్కగా సాగించగలరని భావిస్తున్నాను. దేశములో వర్షాభావమువల్ల నేమి, వరదలవల్ల నైతేనేమి దేశములో కరువులు ఏర్పడుతూ వచ్చాయి. ఈ క్షామాన్నుండి దేశాన్ని రక్షించుకునే నిమిత్తము మనము ఇతర దేశాలను అర్థిస్తూ బిచ్చమాలుతూ అర్థికి అవసరమైతే కొనుక్కుంటూ పని జరుపుకుంటూ వచ్చాము.

అయితే శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సమస్యను పరిష్కరించడము కోసము సక్షత్రాలను సంప్రదిస్తూ కూర్చునే మనిషి కాదు. ఆయన ఈ పరిస్థితిలో పెద్ద మార్పును తెచ్చిపెట్టవలసి ఉంది. ఇది గురుతరమైన కార్యము. ఆయనదీనిని సరళమైన అదృష్ట ముతోనుపరిష్కరించగలరని ఆశిద్దాం"

# స్వపరిపాలనాధికారంలో ద్రవిడప్రాంతీయసమాఖ్య

## డి. ఎం. కే. కొత్త విధానం: ప్రత్యేక ద్రవిడనాడు వాదానికి స్వస్తి

కుంభకోణం, జులై 14: ప్రత్యేక స్వతంత్ర ద్రవిడ నాడు లక్ష్యాన్ని డిఎంకెనాడుతూ ద్రవిడ మున్నేత్ర కజగం కార్యవర్గం గత నవంబరులో తీసుకున్న నిర్ణయాన్ని డి. యం. కే. జనరల్ కౌన్సిల్ నిన్న ఇక్కడ ధృవపరచింది.

ఇకముందు పార్టీ మద్రాస్, కేరళ, ఆంధ్ర ప్రదేశ్, మైసూర్‌లో భారత రాజ్యాంగము. భారత యూనియన్ సర్వసత్తాధికారమునకు లోబడి స్వపరిపాలనాధికారముగల ద్రవిడ యూనియన్ కోసము కృషి చేయాలనే నిర్ణయాన్నికూడా జనరల్ కౌన్సిల్ ఆమోదించింది.

ఇందుకు అనుగుణముగా జనరల్ కౌన్సిల్ కజగం నిబంధనావళిలో మార్పులు చేశారు.

యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షకు హిందీని ప్రత్యామ్నాయ భాషగా ప్రవేశపెట్టడాన్ని కౌన్సిల్ తీవ్రంగా విమర్శించి ఈ ప్రతిపాదనను విరమించవలసిందిగా కోరారు. హిందీయేతరులపై హిందీని బలవంతముగా రుద్దుతున్నందుకు కేంద్ర ప్రభుత్వమును విమర్శించారు.

చైనా దురాక్రమణకు వ్యతిరేకముగా తీసుకునే రక్షణ చర్యలకు ప్రభుత్వానికి తమ మద్దతును హామీ ఇచ్చారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor P.SriRamulu. Phone Madras 22244&21747; Hyderabad: 42703.

# భారత సమాఖ్యనుంచి విడిపోయే ప్రచారం

## శిక్షార్హం చేస్తూ బిల్లు: వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, జులై 14: భారత సమాఖ్యలోంచి ఏ ప్రాంతంగాని విడిపోవాలనిప్రచారాదచేయడం శిక్షార్హమైనా నేరంగా ప్రకటించే బిల్లును ఈ వర్షాకాలపు పార్లమెంటు సమావేశంలో ప్రవేశ పెట్టబోతున్నారు. ఈ బిల్లు ముసాయిదాను దేశీయాంగశాఖవారు తయారు చేశారు.

ప్రస్తుతం ఈ బిల్లు న్యాయశాఖ పరిశీలనలో వుంది.

ఇప్పుడు ఈ బిల్లులోని అంశాలను వెంటనే అమలుజరిపేందుకు ప్రస్తుతం ఆర్డినెన్సును ఒకదాన్ని జారీచేయించే ఆలోచన ప్రభుత్వానికి లేదని దేశీయాంగశాఖ కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథన్ చెపుతున్నదాన్నిబట్టి తెలుస్తున్నది.

ఇటువంటి బిల్లును తెచ్చేందుకు వీలుగా పార్లమెంటు ఇతఃపూర్వమే రాజ్యాంగాన్ని సవరించివుంది. ఆ సవరణకు అనుగుణంగానే ఈ బిల్లు తీసుకొని రాబడుతున్నది.

## ఆఫ్రేషియాసభలో రష్యాకుస్థానం

న్యూఢిల్లీ, జులై 13: 1965 మార్చిలోజరుగనున్న ఆఫ్రేషియా రాజ్యాల మహాసభలో రష్యా పాల్గొనడం దాదాపుగా ఖాయమని ఇచ్చటి రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

జకార్తా సమావేశంలో భారతదేశం ఈసూచన చేసినప్పుడు చైనా, పాకిస్తాన్, ఇండోనీషియా మొదలైన కొన్ని రాజ్యాలు ఈసూచనను వ్యతిరేకించాయి. అయితే ఇప్పుడు ఇండోనీషియా వైఖరి మారినట్లు తెలుస్తున్నది. మొరాక్కో, టునీషియాలుగూడా రష్యాను బలపరుస్తున్నట్లు భావించబడుతున్నది. జులై 17 న జరిగే ఆఫ్రికా అధినేతల సభలో ఈ విషయం ఏమయ్యేది పూర్తిగా తేలేసావకాశం వుంటుందన్నారు.

## భారతీయ మజ్‌దూర్ సంఘ్ దృక్పథం

### కార్యదర్శి వివరణ

విజయవాడ, జులై 14: కార్మికుల కృషిని జాతీయం చేయాలి. పరిశ్రమలలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలి. దేశాన్ని పారిశ్రామికవంతం చేయాలి — ఇదే భారతీయ మజూదూర్ సంఘ దృక్పథమని కార్యదర్శి శ్రీ దత్తోపంత్ ఠేంగే (ఎం.పి.) మొన్న రాత్రి ఇక్కడ జరిగిన విజయవాడ వర్తక గుమాస్తాల సంఘ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: "పరిశ్రమలు యాజమాన్యంలోను, వాటిపై అదుపులోను కార్మికులకు భాగస్వామ్యముండాలి. కాని పరిశ్రమలను జాతీయం చేయరాదు. ధరలసూచీని బట్టి వేతనాలుండాలి. కార్మికుల కనీస అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి ఆర్థిక పరిస్థితులను గురించి ప్రభుత్వము ఒక సర్వే జరిపించాలి."

సభకు శ్రీ డి. పిచ్చయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర మజదూర్ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, శ్రీహరిరావు, శ్రీ బయ్యనపల్లి రావుగార్లుకూడా మాట్లాడారు. శ్రీ డి.వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

## శ్రీ కోనసీమ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్లు

అమలాపురం, జులై 14: పై బ్యాంకుకు క్రింది 13 మంది డైరెక్టర్లుగా ఎన్నికైనారు. శ్రీయుతులు పి. సత్యనారాయణరాజు, రుద్రరాజు పుల్లంరాజు, చల్లా సుబ్రహ్మణ్యం, పల్లా వెంకట్రావు, నడింపల్లి జగ్గరాజు, ఆర్. ఎ. నరసింహం, డా. జే. మల్లపరాజు, గాదిరాజు రామరాజు, నున్నానారాయణరావు, అల్లూరి సత్యనారాయణరాజు, రుద్రరాజు భీమరాజు, జె. నాగమల్లయ్య, నంబూరి రామరాజు.

## రష్యాలో పదవులలో త్వరలో మార్పులు

### బ్రెజ్నెవ్‌కు పార్టీపని; మికోయాన్‌కు దేశాధ్యక్షత

మాస్కో, జులై 14: సోవియట్ రష్యా అధ్యక్షపదవికి శ్రీ బ్రెజ్నెవ్ రాజీనామా చేస్తారని, శ్రీ మికోయాన్ ఆ పదవిలోకి వస్తారని, ఈమార్పులు కొద్దిరోజుల్లో జరగవచ్చునని తెలియవస్తున్నది.

ప్రస్తుతం శ్రీ మికోయాన్ రష్యాలో గౌరవ ఉపప్రధానిగా వుంటున్నారు. అయితే ఈ అధ్యక్షపదవికి ఒక్క శ్రీ మికోయాన్ పేరే గాక, శ్రీ కోసిజిన్, శ్రీ మైఖేల్ సుస్లవ్ శ్రీ జాన్‌సీట్‌లు పేర్లుగూడా వినిపిస్తున్నాయి.

1960 నుంచి శ్రీ బ్రెజ్నెవ్ రష్యా అధ్యక్షుడుగా వుంటున్నారు.

శ్రీ క్రుశ్చేవ్ తర్వాత రష్యా ప్రధానిత్వాన్ని వహించగలవ్యక్తి శ్రీ బ్రెజ్నెవ్ అన్న నడంతులుగూడా వున్నాయి. అందువల్ల ఇప్పుడు ఈయన పార్టీ కార్యకలాపాలపై దృష్టిని కేంద్రీకరించి పనిచేయవలసిన ముఖ్యమైన పదవిని అప్పగించగలరని భావించబడుతున్నది.

మదురై, జులై 14: శివకాశికి 7 మైళ్ల దూరంలోవున్న విజయమంగాపురం గ్రామంలో బాణాసంచా కర్మాగారంలో ప్రేలుడు సంభవించిన కారణంగా జరిగిన ప్రమాదంలో ఇద్దరు పనివాళ్లు మరణించారు. ఈ సంఘటన నిన్న జరిగింది.

రిజిస్టరు ఉబ్బసం హామీలతో మూలికా క్షీరపాయసం (పేర్) 24-7-64 పిర్లపి నాదు ప్రత్యుక్షం లేదు ఉబ్బసం, రొమ్ము పడేశం, ఊపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. వివరములు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Sidh Baba Sewa Ashram, P.O. Chitrakot, U.P.

నేడే తప్పక చూడండి!

శ్రీసత్యనారాయణస్వామివారివ్రతం—పరమదర్శనం

అష్టరాజా పిక్చర్సు

శ్రీ సత్యనారాయణ మహాత్మ్యం

—వాణి రిలీజ్




గోపాల్ ఒక చిన్న పారిశ్రామికుడు. అయనకు కొత్త యంత్రములనిమిత్తం సొమ్ము కావాలి కాని అధిక వడ్డీ ఇవ్వజాలడు. మరియు హామీ ఇవ్వలేడు. అయనకు ఎవరు సహాయపడగలరు?

ది స్టేట్ బ్యాంక్ సహాయపడుతుంది.

అత్యంత పెద్ద బ్యాంకునకు—ఏకాదాయన్ను బహుచిన్న వాడువాడు.

దేశమంతటా గల తమ 1600 ఆఫీసుల ద్వారా, ది స్టేట్ బ్యాంకున్ను దాని ఆధీనమైన ఇతర బ్యాంకులున్ను లఘు పరిశ్రమలకు దిగువ ఆర్థికవసతులను సమకూర్చ గలవు.

ముడి పదార్థములు మరియు ముగింపు సరకుల హామీ మీద అడ్వాన్సు.

ఫేక్టరీ విధానపు అడ్వాన్సులు; హామీ బ్యాంకునందు తాళము వేసియుంచబడ్డాలని సందర్భమున, అప్పుతీసుకొనువారు ముడి పదార్థములను ఎప్పుడైనా తనిఖీ చూచుకొనవచ్చును.

కేవలం ఋణవసతులు; హామీలు ఇవ్వబడజాలని సందర్భమున.

మధ్యమ - గడువు అప్పులు; ఆధునిక మొనర్చుటకు మరియు విస్తరింపు నిమిత్తం.

వాయిదాల ఋణము యంత్రముల కొనుగోలునిమిత్తం.

స్వల్ప వడ్డీ 6 శాతం. కొన్ని ప్రత్యేక సందర్భాలలో హెచ్చుపరిమితి 7 శాతం. సందర్భానుసారం సంభవించే ఖర్చులు సహా.

ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లఘు పరిశ్రమలకు పెద్ద యెత్తున సహాయం.

Aiyart SB. 320 EL